# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 7, ఆగష్టు 2023 | 16 పేజీలు


## హుజూరాబాద్‌ను ప్రభుత్వం ఆదుకోవాలి

### అసెంబ్లీలో ఈటల డిమాండ్



జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఇటీవల వారం రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు హుజూరాబాద్ నియోజకవర్గం తీవ్ర స్థాయిలో ముంపుకు గురైందని, వేలాది కోట్ల రూపాయల నష్టం సంభవించిందని, ఇంత జరిగిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆదివారం రాష్ట్ర శాసనసభలో మాజీ మంత్రి, హుజూరాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అసెంబ్లీలో నిప్పులు చెరిగారు.

3లో...

## కేటీఆర్‌ని సీఎంగా ప్రకటించే ధైర్యం..

# కేసీఆర్‌కు ఉందా?



- లక్షల కోట్ల ఆర్టీసీ ఆస్తులను కాజేసే కుట్రలో భాగమే విలీనం డ్రామా
- బిల్లులను అధ్యయనం చేయనియ్యకుండా గవర్నర్‌పై దుష్ప్రచారం
- పోటీ పరీక్షలను సక్రమంగా నిర్వహించని దద్దమ్మ సర్కారు
- బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

2 లో..

## నిష్క్రమించిన ప్రజా చైతన్య గళం

# గద్దర్



2లో...

- ప్రజా యుద్ధ నౌక గద్దర్ కన్నుమూత
- ఆయన మొదటి ఆల్బమ్ గద్దర్, అదే ఆయన పేరుగా మారింది

వివరాలు 2 లో..

కరీంనగర్ , ప్రభాతవార్త

ప్రజా చైతన్య గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్(74) ఇకలేరు ఆదివారం మధ్యాహ్నం హైదరాబాదులోని అపోలో హాస్పిటలల్‌లో తుది శ్వాసను విడిచారు. ఆయన రాసిన పాటలు, కట్టిన బాణీలు, ఆయన పాడే విధానమే ప్రజా క్షేత్రంలో ప్రాచుర్యం పొందేలా చేశాయి. విప్లవ కవిగా ప్రజా సమస్యలపై ఆయన స్పందించిన తీరే ఆయన్ని ప్రజలకు దగ్గర చేసింది.గద్దర్ మెదక్ జిల్లాలోని తూప్రాన్ గ్రామంలో లచ్చమ్మ, శేషయ్యలకు 1949లో ఒక దళిత కుటుంబంలో జన్మించాడు. తల్లిదండ్రులు ఆయనకు పెట్టిన పేరు గుమ్మడి విట్టల్ రావు, విద్యాభ్యాసం నిజామాబాదు జిల్లా మహబూబ్ నగర్ కొనసాగింది. ఇంజనీరింగ్ విద్య హైదరాబద్‌లో జరిగింది.1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నాడు.తెలంగాణ భావ వ్యాప్తి కోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేశారు. దీని కొరకు ఆయన బుర్రకథ ఎంచుకున్నాడు. ఆయన ప్రదర్శనను చేసిన సినిమా దర్శకులు బి.నరిసింగరావు భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ప్రతి ఆదివారం ఆయన తన ప్రదర్శనలు ఇచ్చే వాడు. 1971లో బి.నరసింగరావు ప్రోత్సాహంతో మొదటి పాట "ఆపర రిక్షా" రాశాడు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది. ఆయన అసలు పేరు గుమ్మడి విట్టల్ రావు. కుటుంబ నియంత్రణ, పారిశుద్ధ్యం వంటి అనేక సామాజిక విషయాల గురించి ఆయన బుర్రకథలను తయారు చేసుకోని ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించేవాడు.

## మోస పోతున్న

# గల్ఫ్ కార్మికులు



- ఎజెంట్లు ల్యాబ్ నిర్వహకులు కుమ్ముక్కు మెడికల్ ఫిట్ నెస్ లేకున్నా బాగానే ఉన్నదని మోసం
- లక్షలలో డబ్బులు వసూలు చేస్తున్న ఎజెంట్లు
- డబ్బులు ముట్టాక నెలల గడుస్తున్న రాని విసా
- మోస పోయామని లబోదిబో మంటున్న గల్ఫ్ కార్మికులు
- 3 కోట్లతో గల్ఫ్ ఎజెంట్ పరార్

వివరాలు 5 లో..

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ఉన్న ఊరును కన్న తల్లిదండ్రులను కుటుంబసభ్యులను వదిలి గల్ఫ్ దేశాలు వెల్లి నాలుగు పైసలు సంపాదించు కోని వస్తామని అను కోంటు వెల్లడానికి సిద్ధమై నకిలి గల్ఫ్ ఎజెంట్‌లను నమ్మి లక్షలు ఇచ్చి అనేక మంది గల్ఫ్ కార్మికులు మోసపోతున్న సంఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, మెట్‌పల్లి, కొరుట్ల డివిజన్‌లలో అనేక మంది గల్ఫ్ వెళ్లుతారు. కాగా గ్రామాలలో అనేక మంది గల్ఫ్ కార్మికులు గల్ఫ్ పోవడానికి సిద్ధపడుతారు. ఈ నెపథ్యంలో కొందరు నకిలి గల్ఫ్ ఏజెంట్లు ఇ దే అవకాశంగా భావించి గల్ఫ్ వెల్లే వ్యక్తుల వద్ద విసా తెప్పిస్తా మని అంత మాబాధ్యత అని చెప్ప లక్షలలో కర్చు ఉంటదని చెప్పుతారు. ముందుగా నీవు గల్ఫ్ వెల్లడానికి మొదట మెడికల్ పరిక్షలు చేయాలి అని మొదట ల్యాబ్ వద్దకు తీసుకకేల్లి అన్ని పరీక్షలు చేయిస్తారు. కొందరు ల్యాబ్ నిర్వహులు ఎలాంటి అనుమతులు లేకుండా ల్యాబ్ టేక్నిషన్ చేయకుండానే అసుపత్రులకు సం బందం లేకుండా ల్యాబ్‌లు నిర్విహిస్తు ఉంటారు.

## కన్నెర్ర చేసిన....



# కండ్లకలక

- అంటువ్యాధిగా ఒకరిని మరొకరికి వ్యాప్తి
- విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న బ్యాక్టీరియా, వైరస్‌లు
- ఆందోళన చెందుతున్న మండల ప్రజలు



వివరాలు 2 లో..

కరీంనగర్ ప్రభాతవార్త

మానవునిలో కళ్లు, చెవులు, ముక్కు, నాలుక, చర్మం అని మనిషి శరీరం ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలో కలిసి మనసు అధీనంలో పని చేస్తుంటాయి. ఈ ఇంద్రియాలన్నీ బాహ్య ప్రపంచంతో అనుబంధం కలిగి.....

# కన్నీరు చేసిన కండ్ల కలక

కరీంనగర్ ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**మానవునిలో కళ్లు, చెవులు, ముక్కు, నాలుక, చర్మం అని మనిషి శరీరం ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలో కలిసి మనసు అధీనంలో పని చేస్తుంటాయి. ఈ ఇంద్రియాలన్నీ బాహ్య ప్రపంచంతో అనుబంధం కలిగివిషయాలను మనుస్సుకు అందిస్తుంటాయి. జ్ఞానేంద్రియాలు నయనం ప్రధానం అని పెద్దలు తరతరాలుగా సామె తగా చెపుతున్న నిజాలు తెలిసినవే. గత వారం రోజుల క్రితం వర్షాల, వరదల కారణంగా వ్యర్ధాలతో బ్యాక్టీరియా,వైరస్‌లు ప్రబలించి రసాయనిక వ్యర్థాలతో కలుషితమై వాతావరణ మార్పులు చెంది విష వాయువులు విరజిమ్ముతూ ఆ జ్ఞానేంద్రియాలలో అతి ముఖ్యమైన కన్నుపై నేడు ప్రభావం చూపుతుంది. మానవుని కన్ను జీవులన్నింటిలోకెల్లా సరళమైన కళ్లు సూక్ష్మ జీవులలో ఉంటాయి. ఇవి పరిసరాలలో కాంతిని ఉనికిని గుర్తించి వెలుగు చీకట్ల మధ్య భేదాన్ని మాత్రమే తెలియజేస్తాయి. వీటి ఆధారంగా జీవ వలయాలు నిర్ధేశించబడతాయి. కిష్టమైన జీవులల్లోని కళ్లు రెటీనాలోని కణాల ద్వారా సమాచారం మెదడుకు చేరవేస్తుంది. అటువంటి అతి ముఖ్యమైన కండ్లనే కండ్ల కలకతో కన్నీర్ర చేసింది. ఈ కండ్ల కలక రెండు కళ్లపై ప్రబావితం చేసి కంటి స ంక్రమణ ఒకరి నుండి మరొకరికి అంటువ్యాధిగా వ్యాప్తి చెందటానికి దారి తీస్తుంది. గ్రామాలలో ప్రధానంగా పారిశుద్ధ్య పనులు



ఎక్కడివక్కడే ఆగిపోవడంతో మురికి కాలువలపై నిల్వ ఉన్న బ్యాక్టీరియా వైరస్‌లను ఈగలు, దోమలు మండల వ్యాప్తంగా అన్నిగ్రామాలను మోసుకెళుతూ కండ్ల కలకను వ్యాప్తి చేస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గురుకల సంక్షేమ హాస్టళ్ల లోని విద్యార్ధులు ఒకరి నుండి మరొకరికి తొందరగా వ్యాప్తి చెందుతుంది. చిన్న పెద్ద తేడా లేకుండా కండ్ల సమస్యలతో ఇబ్బంది పడు తున్నారు. కండ్ల కలక రావడం దీని ప్రారంభ లక్షణాలు. బ్యా క్టీరియా బయట పడిన 5రోజుల నుండి 12 రోజులలో కనబడతాయి. వీటిలో తేలికపాటి దురద, కళ్లు, కనురెప్పల చికాకు, కళ్ల నుండి నీరుకారడం, కళ్లు ఎర్రగా కావడం, తెరవలేకపోవడం, కళ్లల్లో నొపి ్వ, మసకగా కనపడటం, కార్నియా దెబ్బతినడం వంటివి జరుగుతాయి. ఇది కార్నియల్ పూతల అభివృద్ధికి, దృష్టి నష్టానికి దారితీసు్తంది. అంటు వ్యాధులు, మచ్చలు, అంధత్వ సమస్యలకు దారి తీస్తాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అయితే మండల ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలోని వైదు ్యలు సయిద్ అజార్ హైమద్ ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జాగ్రత్తలు పాటిస్తే చాలు కండ్ల కలక నివారించ వచ్చని భరోసా నిస్తున్నారు.

**నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు..**

1.కండ్లు ఎర్రగా మారి మంటలు మండుతున్నట్లయితే వెంటనే ప్రభుత్వ ఆరోగ ్యకేంద్రంలోని డాక్టర్స్‌ను సంప్రదిం చాలి.

2.కండ్ల కలక వచ్చిన వ్యక్తులు వెంటనే నల్లని అద్దాలు వాడాలి.

3. పాఠశాలల్లో, వసతి గృహాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, మనచుట్టూ ఉన్న వారిలో ఎవరైనా కండ్ల కలకతో బాధపడుతున్నట్లయితే వారికి కొంచెం దూరంగా ఉండాలి.

4.ఈ వ్యాధితో బాదపడుతున్న వ్యక్తులు వాడిన వస్తువులు, టవల్స్, సబ్బులు, పిల్లోస్ తాకడం, లేదా వాడటం చేయకూడదు.

5.తరుచు చేతులను సుబ్బుతో కడుక్కొని శుభ్రంగా ఉంచుకోవాలి

6. ఈ వా ్యధి తగ్గేవరకు ఇంటిలో నుండి బయటకు వెళ్లకపోవడం మంచిది.

7.మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

# నిష్క్రమించిన ప్రజా చైతన్య గళం, విప్లవ కెరటం

కరీంనగర్ , ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**ప్రజా చైతన్య గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్(74) ఇకలేరు ఆదివారం మధ్యాహ్నం హైదరాబాదులోని అపోలో హాస్పిటలల్‌లో తుది శ్వాసను విడిచారు. ఆయన రాసిన పాటలు, కట్టిన బాణీలు, ఆయన పాడే విధానమే ప్రజా క్షేత్రంలో ప్రాచుర్యం పొందేలా చేశాయి. విప్లవ కవిగా ప్రజా సమస్యలపై ఆయన స్పందించిన తీరే ఆయన్ని ప్రజలకు దగ్గర చేసింది.

**-గద్దర్ కుటుంబ నేపథ్యం.....**

గద్దర్ మెదక్ జిల్లాలోని తూప్రాన్ గ్రామంలో లచ్చమ్మ, శేషయ్యలకు 1949లో ఒక దళిత కుటుంబంలో జన్మించాడు. తల్లిదండ్రులు ఆయనకు పెట్టిన పేరు గుమ్మడి విట్టల్ రావు, విద్యాభ్యాసం నిజామాబాదు జిల్లా మహబూబ్ నగర్ కొనసాగింది. ఇంజనీరింగ్ విద్య హైదరాబద్‌లో జరిగింది.

**-ప్రజా క్షేత్రంలోకి ఎలా వెళ్లాడు... గద్దర్ అని పేరు ఎలా వచ్చింది....**

1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నాడు.తెలంగాణ భావ వ్యాప్తి కోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేశారు. దీని కొరకు ఆయన బుర్రకథ ఎంచుకున్నాడు. ఆయన ప్రదర్శనను చేసిన సినిమా దర్శకులు బి.నరిసింగరావు భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ప్రతి ఆదివారం ఆయన తన ప్రదర్శనలు ఇచ్చే వాడు. 1971లో బి.నరసింగరావు ప్రోత్సాహంతో మొదటి పాట "ఆపర రిక్షా" రాశాడు. ఆయన



మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది. ఆయన అసలు పేరు గుమ్మడి విట్టల్ రావు. కుటుంబ నియంత్రణ, పారిశుద్ధ్యం వంటి అనేక సామాజిక విషయాల గురించి ఆయన బుర్రథలను తయారు చేసుకోని ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించేవాడు. ఆ తర్వాత అతను అనేక పాటలు రాశాడు. 1972లో పల్లెల్లో జరుగుతున్న ఆకృత్యాలను ఎదురించేందుకు జన నాట్య మండలి ఏర్పడింది. ఇది దళితులను మేల్కొలిపేందుకు వారిని చైతన్య పరిచేందుకు ఏర్పడింది తర్వాత కాలంలో ఆయన అందులో చేరాడు.

**-గద్దర్ ఉద్యోగ జీవితం....**

1975లో గద్దర్ బ్యాంక్ రిక్రూట్‌మెంట్ పరీక్షను రాశాడు. ఆయన కెనరా బ్యాంకులో క్లర్క్‌గా చేరాడు. తర్వాత అతను విమలను వివాహం చేసుకున్నాడు. వారికి ముగురు పిల్లలు, సూర్యడు, చంద్రుడు(2003లో అనారోగ్యంతో మరణించారు), వెన్నెల. మా భూమి సినిమాలో సాయుధ పోరాట యోధుడు యాదగిరి పాత్రలో నటించి యాదగిరి పాడిన బండెనక బండి కట్టి అనే పాటను ఆయనే పాడి ఆడాడు. 1984లో ఆయన క్లర్కు ఉద్యోగానికి రాజీనామా చేశాడు. 1985లో జన నాట్య మండలిలో చేరాడు. ఒగ్గు కథ, బుర్ర కథ, ఎల్లమ్మ కథల ద్వారా గ్రామీణ ప్రజల్లోకి వెళ్లాడు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, బీహర్ రాష్ట్రాల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. కింద గోచి ధోతి, పైన గొంగళి ధరించేవాడు. ఆయన పాడే పాటలకు ప్రజల్లో చైతన్యం కలిగిస్తుంటాయి. దళిత పేదలు అనుభవిస్తున్న కష్ట, నష్టాలను ఆయన బృందం కళ్లకు కట్టినట్టుగా పాటలు, నాటకాల రూపంలో తెలియజెప్పేవారు. ఆయన పాటలు వందలు, వేలు కాసెట్‌లుగా, సిడిలుగా రికార్డ్ అయ్యి అత్యధికంగా అమ్ముడుపోయిన సందర్భాలెన్నో. 1991లో జన నాట్య మండలి ఆధ్వర్యంలో గద్దర్ హైదరాబాద్‌లో నిజాం కాలేజి గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ భహిరంగ సభకు 2లక్షల మంది ప్రజలు హాజరయ్యారంటే ఆ రోజుల్లో ప్రజాక్షేత్రంలో ఆయన పాటకు ఉన్న విలువ అవగతం అవుతుంది. 1997లో ఆయన పై కాల్పులు జరిగాయి. ఆయన శరీరంలోకి అనేక బుల్లెట్లను మాత్రం డాక్టర్‌లు తొలగించలేదు. అది తొలగిస్తే ఆయన ప్రాణాలకే ప్రమాదమని వది లేశారు. ఆయన ఒంట్లో బుల్లెట్ బాధిస్తున్నప్పటికి ప్రజా క్షేత్రంలో చివరి శ్వాస వరకు ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తునే ఉన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన రాసిన పాటలు, ఆయన గలం అజరామరంగా నిలిచే ఉంటాయి.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, ప్రభాతవార్త

ఆదివారం రోజు మంచిర్యాల పట్టణంలోని సురభి కాంప్లెక్స్‌లో శ్రీహర్ష జూనియర్ కాలేజ్ 2003-2005 సిఈసి స్టూడెంట్స్ ఆధ్వర్యంలో 20 సంవత్సరాల తర్వాత ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్నేహితుల దినోత్సవం సందర్భంగా జరుపుకోవడం చాలా సంతోషకరమని శ్రీహర్ష జూనియర్ కళాశాల అధినేత పల్లె భూమేష్ అన్నారు. అలనాటి బ్యాచ్ ఈ రోజు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. అనంతరం పల్లె భూమేష్‌ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులను సత్యం, పివి రావు, రమేష్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఆత్రం అరుణ్ కుమార్, సిహెచ్ మురళి, సురేష్, రఫీ, శ్రీనివాస్, కిరణ్ రావు, అవంతి, ఏ.శ్రీనివాస్ సుమారు 55 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కేటీఆర్‌ని సీఎంగా ప్రకటించే ధైర్యం కేసిఆర్‌కు ఉందా ...?

కరీంనగర్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :**అసెంబ్లీలో రాష్ట్ర మంత్రి, సీఎం కుమారుడు కేటీఆర్ వ్యవహరిస్తున్న తీరు మార్చుకోవాలని బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేసిఆర్ కొడుకు (కేటీఆర్)కు అహంకారం ఎక్కువైందని వ్యాఖ్యనించారు. ఆదివారం అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలోని 508 రైల్వే స్టేషన్‌ల అభివృద్ధి కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా భారత ప్రధాని నరేంద్రమోఈ ప్రారంభించగా కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డ్రగ్స్ తీసు కుంటాడెమో ఎప్పుడు నిషాలో ఉంటాడు కదా .. అందుకే మంత్రి కేటీఆర్ కూడా అలా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. కేటీఆర్ అహంకారం చూసి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు చీదరించుకుంటున్నారని మండిపడ్డారు. ఇవన్నీ తెలిపి కేటీఆర్‌ను సీఎంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించడం లేదన్నారు. కేటీఆర్ నిన్ను సీఎంగా ప్రకటించే దమ్ముందా .. దమ్ముంటే ఎన్నికలకు ముందే సీఎంగా నిన్ను ప్రకటించమని కేసిఆర్ చెప్పు అని సవాల్ విసిరారు. అదే జరిగితే బీఆర్ఎస్ పార్టీలో ఒక్క ఎమ్మెల్యే కూడా పార్టీలో ఉండరని, అందరూ వెళ్ళిపోతారని అన్నారు. అసెంబ్లీ రాజాసింగ్‌ను చూస్తేనే కేటిఆర్‌కు వణుకు పుడుతుందన్నారు. కేటిఆర్‌కు దుమ్ముంటే గోషామాల్‌లో రాజాసింగ్‌పై పోటీ చేసి గెలవమను అంటూ సవాల్ విసిరారు. కరీంనగర్ తీగలగుట్టలో రోడ్డుపై రైల్వే ట్రాక్‌లు ఉంటే కేంద్ర జాతీయ రహదారులు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడితే పూర్తి స్థాయి నిధులు తీసుకొచ్చారని తెలిపారు. కేంద్రం చేసిన అభివృద్ధి పనుల్లో భాగమే తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసిందని, కేంద్రాన్ని తిట్టడమే పనిగా సీఎం, మంత్రులు పెట్టుకున్నారని అన్నారు. ఆర్టీసీ కార్మికులను విలీనం చేస్తామంటూ మోసం చేయాలని, కేసిఆర్ చేసిన కుట్రలు బయటకు రావడంతోనే రాష్ట్ర గవర్నర్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆర్టీసీ కార్మికులకు ఇవ్వాల్సిన రూ.9వేల కోట్ల మేరకు పీఎఫ్ నిధులతో పాటు సీపీఎస్ నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందని ఆరోపించారు. ఆర్టీసీకు చెల్లించాల్సిన పైసలివ్వకుండా, ఆర్టీసీకు ఎంత ఆస్తి ఉందని చెప్పకుండా విలీనం చేస్తారా అని ప్రశ్నించారు. ఆర్టీసీకు దాదాపు రూ.1లక్ష కోట్ల ఆస్తులున్నాయని, వాటిని బీఆర్ఎస్ లీడర్లు, కేసిఆర్ బంధువులకు లీజు పేరుతో దోచి పెడుతున్నారని తెలిపారు. ఆర్టీసీ పెన్షనర్‌లకు రావాల్సిన బకాయిల్విలేదని, గవర్నర్ స్టడీ చేస్తుంటే అవన్ని బయట పెడతాయనే భయంతోనే గవర్నర్ వ్యవస్థనే రాష్ట్ర ప్రభుత్వం బదనాం చేస్తున్నారన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని పూర్తిగా స్వాగతిస్తున్నామని, అయితే కమిటీలు, జీవోల పేరుతో కాలయాపన చేసి ఎన్నికల్లో ఓట్లు దండుకుని మోసం చేయాలని కేసిఆర్ చూస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం సిగ్గు చేటని, తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేసిఆర్ భాష, అహంకారం చూసి ఆ పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు చీదరించుకుంటున్నారన్నారు. భారీ వర్షాలు, వరదలతో జనం అల్లాడుతుంటే పరామర్శించకుండా మహారాష్ట్ర పోయి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. నా కొడుకు కాబోయే ముఖ్యమంత్రి అని మీ అయ్యను ప్రకటించమని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. తెలంగాణ కోసం ఉద్యమం చేసిన ఎమ్మెల్యేలు ఊరుకుంటారా అని అడిగారు. కేసిఆర్ ఇస్తానన్న హామీలేమైనయో చెప్పాలని, ఎంతమందికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, దళిత బంధు, ఫ్రీ యూరియా, ఉద్యోగస్తులకు 1వ తారీఖు లోపే జీతాలు ఇచ్చారో చెప్పాలని అన్నారు. నిరుద్యోగులు అల్లాడుతున్నారని, పరీక్షలు నిర్వహించడమే చేతగాదని, పరీక్షలు నిర్వహిస్తే పేపర్ లీకైతదని, ఒకవేళ పరీక్షలు సరిగ్గా జరిగితే ఉద్యోగ నియామకాలు చేయరు ... ఎప్పుడైనా ఉద్యోగాలిస్తే ఆ ఉద్యోగులకు సక్రమంగా జీతాలియ్యరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజాసింగ్ దమ్మేంటో తెలుగు కాబటే కేసిఆర్ గజ గజ వణుకుతున్నాడని, గోషామాల్‌లో రాజాసింగ్‌పై కేటీఆర్ పోటీ చేయాలని సవాల్ విసిరారు. కేసిఆర్ కొడుకు వ్యవహారశైలిని చూసి ప్రజలు చిదరించుకుంటున్నారన్నారు. ఇంటెలిజెన్స్ అధికారులను అడిగితే వాస్తవాలు చెబుతారన్నారు.

# హుజురాబాద్‌ను ప్రభుత్వం ఆదుకోవాలి..

**-అసెంబ్లీలో ఈటల డిమాండ్**

**- అపారనష్టం జరిగింది.. ఇంజనీరింగ్ శాఖ కమిటీని పంపించండి..**

**- హౌసింగ్‌బోర్డు కాలనీ నాలుగు సార్లు ముంపుకు గురైంది..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



ఇటీవల వారం రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు హుజురాబాద్ నియోజకవర్గం తీవ్ర స్థాయిలో ముంపుకు గురైందని, వేలాది కోట్ల రూపాయల నష్టం సంభవించిందని, ఇంత జరిగిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆదివారం రాష్ట్ర శాసనసభలో మాజీ మంత్రి, హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అసెంబ్లీలో నిప్పులు చెరిగారు. హుజురాబాద్ నియోజకవర్గంలో నాలుగు నదులు ఉన్నాయని, ఒకటి మానేరునది, ఒకటి కానపర్తినది, వీణవంక, వాగోడు రామన్నపల్లి వాగులు పొంగిపొర్లి వేలాది ఎకరాలలో భూములు దెబ్బతిన్నాయని, వందల ఎకరాలలో నీటి ప్రవాహానికి వ్యవసాయ భూములు తాటి చెట్టులోతు కయ్యలు పడ్డాయని, చెక్‌డా ్యంలు వరదనీటిలో కొట్టుకుపోవడంతో వేలాది కోట్ల రూపాయలనష్టం జరిగిందని ఈటల రాజేందర్ శాసనసభలో వివరించారు. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీలు వరద తాకిడికి 200వరకు ఇండ్లు మునిగిపోయాయని, ప్రజలు కట్టుబట్టలతో ఇండ్లు విడిచిపోయి ప్రాణాలు కాపాడుకున్నారని, ఇంత జరిగిన ప్రభుత్వం కనెత్తన చూడకపోవడంతో ఈటలరాజేందర్ ఆవేదన వ్యక్తం చేసారు. నియోజకవర్గంలోని వీణవంక, జమ్మికుంట, ఇల్లందకుంట, కమాలాపూర్ మండలాలలో పెద్ద మొత్తంలో నష్టం జరిగిందని, హుజురాబాద్ మండలంలో ఇండ్లు కూలీపోయాయని, ప్రభుత్వం మానవీయ కోణంలో ఇంజనీరింగ్ శాఖ అధికారుల కమిటీని నియోజకవర్గానికి పంపించి, కొట్టుకుపోయిన రోడ్లు, పంట పొలాలు, చెక్‌డ్యాంలు, కల్వల ప్రాజెక్టు, కూలీపోయిన ఇండ్ల నష్టాలను అంచనాలు వేయించి హుజురాబాద్ రైతాంగాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి కేసిఆర్ సమక్షంలో ఈటల రాజేందర్ సభాపతికి వివరించారు. నష్టపోయిన పంటపొలాలు దెబ్బతిన్న రైతన్నలు ఆర్థికంగా ఆదుకుని, కొట్టుకుపోయిన పంట పొలాలను తిరిగి పొలాలను సమంతరంగా చేసుకొనే విధంగా వారిని ఆదుకోవాలని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేసారు. హౌసింగ్‌బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీలు వరద నీటిలో మునిగిపోకుండా వరద కాల్వల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు.

## శ్రీనివాస్ పెన్సిల్ పడితే అద్భుతాలే

### పెన్సిల్ ఆర్ట్సులో రాణిస్తున్న చింతగూడ గ్రామ యువకుడు

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :



లలిత కళల్లో ఒకటి చిత్రలేఖనం... కళల లోకంలో ఒక కళ చిత్రలేఖనం.. చిత్రలేఖనం ఊహకి రూపాన్ని ఇచ్చే ఒక చక్కని సాధనం.. పెన్సిల్ చేతపట్టుకొని ఒక ఆకారాన్ని పేపర్‌పై ఆవిష్కరించడం ఎంతో కష్టం.. ఉన్నది ఉన్నట్లు అందంగా ఆకుట్టకునేలా ఒక తెల్లకాగితంపై గీకాలంటే చాలా ప్రతిభ ఉండాలి... ఆ ప్రతిభకు అద్భుతం అనే పదం కూడా చిన్నబోతుంది... ఇలాంటి గొప్ప కళా ప్రతిభ ఉన్న యువ కళాకారుడు కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన జుమిడి శ్రీనివాస్. పెన్సిల్ ఇతని నేస్తం ఇతను కళ్లతో చూసి పెన్సిల్‌తో అచ్చుగుద్దినట్లు చిత్రాలను గీసేస్తున్నాడు. చిన్నప్పటి నుండి చిత్రలేఖనంపై ఉన్న ఆసక్తితో పాఠశాలలో చదివేటప్పుడు సాంఘీక శాస్త్రంలోని భారతదేశ చిత్రపటం. సామాణ్య శాస్త్రంలోని హృదయ చిత్రపటం క్కగా గీయడం చూసి పాఠశాల ఉపాధ్యా యులు మెచ్చుకొని వెన్నుతట్టి ప్రోత్సహిం చడం, ఇంట్లో ఖాళీ సమయాల్లో కూడా చిన్న చిన్న చిత్రాలు గీస్తూ ఉండడం చూసి కుటుంబ సభ్యులు కూడా మెచ్చుకోవడంతో పాటు స్నేహితుల ప్రోత్సాహంతో చిత్రలేఖనంపై ఆకస్తి పెంచు కున్నట్లు శ్రీనివాస్ చెబుతున్నాడు. శ్రీ ని వా స్ కుంచె(పెన్సిల్) నుండి జాలువారిన చిత్రాలలో సినిమా రంగానికి , రాజకీయరంగానికి చెందిన పలువురు ప్రముఖులు ఉన్నారు. పెన్సిల్ సహాయంతో గీచిన ప్రముఖుల చిత్రాలు ఔరా అనిపించుకుంటున్నాయి. శ్రీనివాస్ తన మనసులోని భావాల ద్వారా విభిన్న రీతిలో ఉన్న ప్రముఖుల చిత్రాలను గీస్తున్నాడు. సినీ హీరోలు రామ్, సూర్య, రామ్‌చరణ్ చిత్రాలను ఉన్నది ఉన్నట్లుగా గీశాడు. ఎవరి వద్ద శిక్షణ పొందకుండా తనంటత తానే స్వతహాగా నేర్చుకుని పెన్సిల్ ఆర్ట్సులో రాణిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నాడు. ఈ యువకుడు చదువుతన్న సమయంలో చిన్న చిన్న చిత్రాలను పెన్సిల్ సహాయంతో చిత్రాలను గీస్తూ పెన్సిల్ ఆర్ట్సు పై మక్కువ పెంచుకున్నాడు. తాను వేసిన పెన్సిల్ చిత్రాలు వాట్సాప్, ఇన్‌స్ట్రాగ్రామ్, ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేయడంతో తనలోని టాలెంట్ వెలుగు చూసింది. ఎవరి వద్ద శిక్షణ పొందకుండా తనంతట తానుగా పెన్సిల్ సహాయంతో పేపర్‌పైన ఆర్ట్సు వేయడం నేర్చుకున్నాడు. శ్రీనివాస్ కుంచె నుండి జాలు వారిన చిత్రాలలో ప్రశంసలు పొందిన చిత్రాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ( భాతర రాజ్యాంగ నిర్మాత), ద్రౌపతి ముర్ము (భారత రాష్ట్రపతి), కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి). కోనేరు కోనప్ప ( సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే)లతో పాటు సినీ హీరోలు రామ్, సూర్య, రామ్‌చరణ్ చిత్రాలను ఉన్నాయి. పై చిత్రాలను పెన్సిల్ సహాయంతో ఉన్నది ఉన్నట్లు గీసి ప్రశంసలు అందకుంటున్నాడు. ఈ బొమ్మలను సామాజిక మాధ్యమాలు వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగామ్, యూటూబ్‌లలో అప్‌లోడ్ చేయడంతో ఆకట్టుకుంటున్నాయి. ఇంత అద్భుతంగా పెన్సిల్ సహాయంతో ఉన్నది ఉన్నట్లుగా అచ్చుగుద్దినట్లు చిత్రాలు గీస్తున్న జుమిడి శ్రీనివాస్‌ను ప్రశంసిస్తున్నారు. పెన్సిల్ ఆర్ట్సులో రాణిస్తున్న చింతగూడ గ్రామానికి చెందిన ఈ యువకుడిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ప్రశంసిస్తూ భవిష్యత్‌లో ఆర్ట్సులో మరింత రాణించాలని ఆకాక్షిస్తున్నారు.

**భవిష్యత్తులో మరిన్ని గొప్ప చిత్రాలు గీయాలన్నదే లక్ష్యం : జుమిడి శ్రీనివాస్, పెన్సిల్ ఆర్ట్సు కళాకారుడు,చింతగూడ**



చిత్రలేఖనం అంటే నాకు చాలా ఇష్టం. ప్రతీ మణిసిలో ఏదో ఓ కళ దాగి ఉంటుంది. దానిని గుర్తించి ప్రయ్నతం మొదలు పెట్టి ఆచరణలో పెడితే అద్భుతాలు చేయవచ్చు. నాకు చిన్నప్పటి నుండి చిత్రలేఖనంపై ఆకస్త ఉండేది. ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల ప్రోత్సామంతో నాలో మరింత ఆకస్తి పెరిగింది. చిత్రలేఖనంలో మరిన్ని మెలుకువలు నేర్చుకొని భవిష్యత్తులో మరిన్ని గొప్ప గొప్ప చిత్రాలు గీసి మా చింతగూడ గ్రామస్థులకు, కుటుంబ సభ్యుల ప్రశంసలు పొందాలన్నదే నా లక్ష్యం.

## వరదతో కొట్టుకుపోయిన భూములకు నష్టపరిహారం ఇవ్వాలి

పెంబి, ప్రభాతవార్త :

కడెం ప్రాజెక్టుపై పాలకుల నిర్లక్ష్యంతో కడెం ప్రాజెక్టుపై ఆధారపడి ఉన్న రైతులకు శాపంగా మారిందని ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పెంబి మండలంలో ఇటీవల వరదలకు కొట్టుకుపోయిన భూములను రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వ నుంచి పెంబి పరిసరాల్లోని రైతులు వారి భూముల్లో పంటలు పండిస్తున్నారని, పక్కనే కడెం వాగు ప్రవహిస్తున్న ఇంతకుముందు భూములకు నష్టం జరుగలేదన్నారు. అయితే 4 ఏళ్లుగా కడెం ప్రాజెక్టు గేట్లు రిపేర్ చేయకపోవడం, అధికారుల నిర్లక్ష్యంతో కడెం ప్రాజెక్టు పైన ఉన్న భూములు వరదలకు కొట్టుకుపోతున్నాయని అన్నారు. ఇంత జరుగుతున్నా పాలకులకు చీమకుట్టినట్లయినా లేదని వాపోయారు. నాలుగేళ్లుగా ఇలా జరుగుతున్నా నష్టపరిహారం అందించిన నాధుడే కరువయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తులాల సదాశివ్, మాజీ ఎంపిపి రామేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఐదు వెంకటేష్, ఎయ్య నాగరాజు, వెంకటి, బొజ్జ గంగన్న, బొజ్జ రమేష్, కూన భీమేష్, మాజీ సర్పంచ్ షిండే సదాశివ్, మహేంధర్, మాజీ ఎంపిటిసి రాంసింగ్, ప్రకాష్, సత్తెనపల్లి శక్తి కేంద్ర ఇంచార్జి రాథోడ్ శైలేంధర్, కైలాష్, పాండురంగ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మహిళను వేదించిన కేసులో.. ఆగంతకుడి అరెస్టు రిమాండ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఒక పత్రికకు విలేకరిగా పనిచేస్తున్న ఒరుగంటి శ్రీనివాసరావు అనే వ్యక్తి జమ్మికుంట పట్టణంలోని ఒక వివాహిత మహిళను గత కొంత కాలంగా లైంగికంగా వేదింపులకు గురిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం సదరు మహిళ జమ్మికుంట బస్టాండ్ సమీపంలోని కిరాణ షాపుకు వెళ్లగా, ఆమెను వెంబడించిన శ్రీనివాసరావు, కిరాణ షాపుకు వెళ్లి ఆమె శారీరాకృతిని వర్ణిస్తూ మాటలు అనడంతో సదరు వివాహిత నువ్వు నన్ను ఎందుకు వేదిస్తున్నావు అంటూ.. అక్కడికి చేరుకున్న జనమందరి ముందు శ్రీనివాసును వివాహిత నిలదీసింది. మహిళ అని చూడకుండా, శ్రీనివాసరావు ఆ మహిళపై చేయిచేసుకోగా, అక్కడ ఉన్నటువంటి తోటి మహిళలు అందరూ కలిసి చెప్పులతో దేహశుద్ధి చేసారు. ఈ సంఘటనపై బాధిత మహిళ స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ బార్పాటి రమేష్‌కు ఫిర్యాదు చేసింది. విచారణ జరిపిన సిఐ రమేష్ అరెస్టు చేసి, ఆదివారం సాయంత్రం రిమాండ్ పంపినట్లు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసరావుపై గతంలో రెండు ఎస్సి, ఎస్టి అట్రా సిటి కేసులతో పాటు, ఇల్లందకుంట మండలంలో మహిళ ఎంపిడివోను వేదించిన కేసు, జమ్మికుంట టౌన్‌లో రౌడిషీటర్‌గా కేసు నమోదైనట్లు సిఐ రమేష్ తెలిపారు. శ్రీనివాసరావుపై ఇంకా పలువురు పిర్యాదు చేయడానికి ఒక్కొక్కరుగా స్టేషన్‌కు వస్తున్నారని సిఐ రమేష్ తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామానికి చెందిన నారి భీమన్న మతిస్థిమితం లేకుండా జీవిస్తూ ఉండేవాడు. అయితే గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆయన ఉంటున్న ఇళ్లు పూర్తిగా కూలిపోవడంతో ఉండడానికి ఇబ్బందులు పడేవాడు. ఇది గమనించిన స్థానిక సామాజిక కార్యకర్త ముంజ ప్రసాద్ తనవంతు సహాయంగా ఇళ్లుపై కప్పడానికి తగు జాగ్రత్తలు చేయించారు. అధికారులు స్పందించి నారి భీమన్నకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్య చూపాలని గ్రామ ప్రజలు అన్నారు.

## మేరా మిట్టి మేర దేశ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బీజేపీ నేతలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



మేరా మిట్టి మేర దేశ్ కార్యక్రమం వర్క్‌షాప్‌లో నిర్మల్ జిల్లా బీజేపీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్, రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దిలావర్‌పూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరిక

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మెట్టు రాజు పటేల్, దేవరావు పటేల్, భోజారాం పటేల్‌తో పాటు పలువురు బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ రాజేశ్వర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, వీరేష్, శైలేశ్వర్, చందుతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం తాగించి.. తాడుతో బిగించి హత్య

## -హత్యకు కారణం అక్రమ సంబంధమే..?
## -నిందితుల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త



అక్రమ సంబంధం అనే అనుమానంతో ఒక యువకునికి మద్యం తాగించి.. తాడుతో బిగించి హత్య చేసి కెనాల్‌లో పడేసిన నిందుతులను కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆదివారం అరెస్ట్ చూపారు. ఆయన వివరాల ప్రకారం పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతానికి చెందిన షేక్ సమీర్ (22)అనే యువకుడు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్నాడు. ఈ నెల 2వ తేది నుండి యువకుడు కనిపించగా పోగా, స్థానిక డీ-40కెనాల్‌లో మృత దేహం లభ్యమైంది. మృతుని తండ్రి షాదుల్లా ఫిర్యాదు మేరకు అనుమానస్పదం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో భాగంగా సమీర్ మృతిలో స్థానిక అంబేడ్కర్‌నగర్‌కు చెందిన కండ్లె ఈశ్వర్, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్‌కు చెందిన ఉట్నూరి బాలశంకర్‌ల పాత్ర ఉందని గుర్తించారు. ఇరువుని పట్టుకునే ప్రయత్నంలో ఎస్సై కిరణ్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు బృందాలుగా విడిపోయి వెతుకుతుండగా, పట్టణంలోని కల్లూర్‌రోడ్ ప్రాంతంలో శ్రీలక్ష్మీ నరసింహా బ్రిక్స్ వద్ద పట్టుబడగా, పట్టుబడ్డ యువకులను విచారించగా సమీర్‌ను హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. సమీర్ అనే యువకుడు ఈశ్వర్ భార్య మేరితో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని ఈశ్వర్ అనుమానం పెంచుకున్నాడు. సమీర్‌ను ఎలాగైనా హతమార్చేందుకు గంగశంకర్‌తో వ్యూహం రచించి, తన భార్య మేరికి ఇవ్వాల్సిన రూ. 40వేలు సైతం శంకర్‌కు ఇస్తానని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 2న రాత్రి 8.45లకు సమీర్‌కు ఫోన్ చేసి మద్యం సేవిద్దామని, డీ-40కెనాల్‌కు రావాలని సూచించగా, సమీర్ పట్టణానికి చెందిన తన స్నేహితుడు కొంపల్లి వినయ్‌కు సంబంధించిన టీఎస్ 21సీ 5617నెంబర్ గల పల్సర్ ద్విచక్రవాహనంపై ఇప్పుడే వస్తానని తెలిపిన సమీర్ కెనాల్ వద్దకు చేరుకొని, వారితో మద్యం సేవించాడు. మద్యం సేవించే క్రమంలో ఈశ్వర్‌కు సమీర్‌ల మధ్య గొడవ జరుగగా, అదును చూసిన బాలశంకర్ సమీర్ వెనుక నుండి మెడ భాగంలో నైలాన్ తాడుతో బిగించి హత్య చేసి, మృతదేహన్ని, అతను తెచ్చుకున్న ద్విచక్రవాహనాన్ని స్థానిక కెనాల్ పడేశారు. హత్యకు ఉపయోగించిన తాడును పక్కనే ఉన్న చెట్ల పొదల్లో పడేశారు. సమీర్ మొబైల్‌లోని సిమ్ తీసుకొని ఆత్మహత్య చేసుకుంటున్నట్లు మేరి ఫోన్‌కు మేసేజ్ చేసి సమీర్ ఆత్మహత్య చేసుకుంటున్నట్లు నమ్మించే ప్రయత్నం చేశారు. నిందితులు ఇరువురిని రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. నిందుతులను పట్టుకోవడంలో ఛాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై కిరణ్‌కుమార్‌ను సీఐ ప్రవీణ్‌కుమార్ అభినందించారు. ఈ సమావేశంలో ఎస్సైలు కిరణ్‌కుమార్, ఇంద్రకిరణ్‌రెడ్డిలు, పోలీసు సిబ్బంది రాజయ్య, సురేష్, రాజశ్రీ, రాజేశ్వర్, ఎల్లయ్య, విజయ్, శ్రీధర్, నరేష్, సత్యయ్య, గంగాధర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# చలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి తరలిరండి

ఓదెల,ప్రభాతవార్త :

ఓదెల మండల కేంద్రంలో కోరుట్లలో 13 ఆగస్టు 2023 లో పద్మశాలి రాజకీయ యుద్ధభేది ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్న సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణకు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి ముఖ్య అతిథిగా వచ్చి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలి నేతలు రాజకీయంగా అన్ని రంగాలలో ఎదగాలని ఐఏఎస్ అధికారి నరహరి ప్రోతు బలంతో కోరుట్లలో రాజకీయాలకు అతీతంగా ఆగస్టు 13న పద్మశాలి రాజకీయ యుద్ధభేరి ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేయనైనది ఈ యుద్ధభేరి సభకు పద్మశాలి నేతలు కుటుంబాలతో సహా వచ్చి ఈ సభలు విజయవంతం చేయవలసిందిగా వారన్నారు. పద్మశాలి కుల బాంధవులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని అధిక జనాభా కలిగిన మనం రాష్ట్రంవ్యాప్తంగా విస్తరిస్తున్న పద్మశాలీలను సంఘటితం చేసేందుకు అనువైన పట్టణంగా ఈ సభను ఏర్పాటు చేయడమైంది. వచ్చే శాసనసభ ఎన్నికలలో పదిమంది ఎమ్మెల్యేలుగా అలాగే పార్లమెంటులో ముగ్గురు ఉండి తీరాలని అదేవిధంగా రాజకీయ రంగంగా మన పద్మశాలీలం ఎదగాలని రాష్ట్రంలో పద్మశాలిలకు జరుగుతున్న సామాజిక ఆర్థిక రాజకీయ అంటరానితనాన్ని రూపుమాపేందుకు పౌరుషం కలిగిన ప్రతి ఒక పద్మశాలి బిడ్డ నడుం బిగించి కథను తొక్కాలని మనమంతా సంగటితం కావాలని వారన్నారు. అందుకోసం కొరటలో జరిగే యుద్ధభేరి సభకు కుటుంబ సమేతంగా వచ్చి సభను విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి,ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్,ముఖ్య సలహాదారులు చీకట్ల




ముండయ్య,కార్యదర్శి ఆడపు చంద్రమౌళి, మండల అధ్యక్షుడు పర్శ రమేష్, ప్రధాన కార్యదర్శి తాటికొండ రామచంద్రం,డాక్టర్ మెరుగు భీష్మచారి,పెద్దపల్లి సంఘం అధ్యక్షులు స్వతంత్ర కుమార్,క్యాతం రాజేంద్రప్రసాద్,ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు,మెరుగు సారంగం పరిష మల్లేష్,కడ మేరుకుల రమేష్,అర్కాల తిరుపతి,క్యాతం వెంకటేశ్వర్లు,క్యాతం శ్రీనివాస్,బూర రవి,గుండ్లపల్లి శ్రీను,కేతం మల్లేశం,తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పోస్టాఫీసుల్లో జాతీయ జెండాల అమ్మకం

### -ఇన్స్పెక్టర్ నరేష్ అరికాల

ఓదెల,ప్రభాతవార్త :



ఓదెల మండలం పెద్దపల్లి పోస్టర్ డివిజన్ సూపరింటెం డెంట్ పసునూరి ప్రభాకర్ ఆదేశాల మేరకు అజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా మండలంలోని తపాలాశాఖ ఆధ్వర్యంలో ప్రతి పోస్టాఫీసులో జాతీయ జెండాలను అమ్మనున్నట్లు సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ నరేష్ అరికాల ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ జెండా కావాల్సిన వారు పోస్టాఫీసుకు వెళ్లి లేదా పోస్టు మాస్టర్ లేదా పోస్టు మ్యాన్ కి రూ.25 చెల్లించాల్సి ఉంటుందన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఈపిఓఎస్‌టిఓ ఎఫ్‌ఎఫ్ ఐసిఈ. జిఓవి.ఐఎన్ వెబ్ సైట్ ద్వారా ఈ నెల 12 వరకు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవచ్చన్నారు. అన్‌లైన్ బుకిర్ చేసుకున్న వారికి పోస్టుమాన్ ద్వారా జెండాను ఇంటికి డెలివరీ చేస్తామని ఆయన తెలిపారు. విద్యాలయంలు లేదా కార్యాలయాలు కూడా ఎక్కువ మొత్తంలో జెండాలు అవసరం ఉన్న కూడా పోస్టు ఆఫీసులో సంప్రదించవచ్చు అని తెలిపారు.

## ప్రొఫెసర్ జయశంకర్ 89 వ జయంతి వేడుకలు

ఓదెల,ప్రభాతవార్త :



ఓదెల మండలం కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 89 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ సబ్బండ వర్ణాలను ఒక తాటిపై తీసుకొచ్చి,తెలంగాణ రాష్ట్ర సాధనకై మలి దశ ఉద్యమం ఏ విధంగా చేయాలో మన నీళ్లు నిధులు నియమకాలు ఉద్యోగాలు ఏలా రా బట్టుకోవాలో అనే విషయంపై మలి దశ ఉద్యమంలో గ్రామ అధ్యక్షులు పోలోజు రమేష్,ఉపాధ్యాక్షులు నూతి ప్రతాప్,కోశాధికారి నాగుల మల్యాల ప్రశాంత్,మండల అధ్యక్షులు నాగవేల్లి ఈశ్వర్,జిల్లా నాయకులు నాగవల్లి శ్రీమన్నారాయణ,శ్రీమంతుల వీరబ్రహ్మం కొండపాక నరసింహ చారి,నూతిశంకర్,వెలిషాజు రవీందర్,శ్రీరామోజు శ్రీనివాస్,బ్రహ్మండ్లపల్లి రవీంద్రచారి,భీమయ్య,రాజయ్య,దురిషేటి రమేష్ బాబు, నారాయణ,రమేష్, దేవరకొండ ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.




## రోగులకు పండ్ల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్స్ ంపిపణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ నిర్వాహకులు మాటా ్లడుతూ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టత తెలుపుతూ, చంటి పిల్లలకు మొదటి 6నెలలు తల్లిపాలు అమృతంతో సమానమని, ఆకుకూరలు, గుడ్లు, పాలు వంటి బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యమ్రంలో అధ్యక్ష, కార్యదర్శులు వనపర్తి చంద్రమోహన్, వనపర్తి రమయ్య, కార్యదర్శులు కుందారపు మహేందర్, కుందారపు ప్రేమలత, క్లబ్ నాయకులు గంగాధర్, వైద్యులు సునీతారాణి, సిబ ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ జయంతి వేడుకలు

కథలాపూర్, ప్రభాతవార్త



తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను మండలంలోని సిరికొండ నవతరం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు గాంధారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జయశంకర్ నిరంతర కృషి ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్ర ఎప్పటికీ మరువలదేన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసోజి ప్రశాంత్, నరేష్, రాజశేఖర్, గణేష్, శివరాజ్, దేవేందర్‌గౌడ్, శంకర్, నర్సయ్య, భాను, ధనుష్, అభిషేక్, మహేష్, హర్ష, శశి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని పోతారం గ్రామానికి చెందిన ముస్కెం సత్యనారాయణ గత కొని ్న రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో మృతి చెందాడు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్య నిర్మలపై కుటుంబ బారం పడింది. విషయం తెలిసిన జగిత్యాల జిల్లా సహాయక బృందం ఆధ్వర్యంలో 25కిలోల బియ్యం రూ. వెయ్యి, 15రకాల నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు తాలుక మల్లేష్, కల్లూరి మల్లేష్, గూడూరు రాకేష్, అశోక్, శంకర్, దేవయ్య, రాజంలు పాల్గొన్నారు.

# మోస పోతున్న గల్ఫ్ కార్మికులు

**-ఏజెంట్లు ల్యాబ్ నిర్వహులు కుమ్ముక్కు**

**-మెడికల్ పిట్ నెస్ లేకున్నా బాగానే ఉన్నదని మోసం**

**-లక్షలలో డబ్బులు వసూలు చేస్తున్న ఏజెంట్లు**

**-డబ్బులు ముట్టాక నెలల గడుస్తున్న రాని విసా**

**-మోస పోయామని లబోదిబో మంటున్న గల్ఫ్ కార్మికులు**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
ఉన్న ఊరును కన్న తల్లిదండ్రులను కుటుంబసభ్యులను వదిలి గల్ఫ్ దేశాలు వెల్లి నాలుగు పైసలు సంపాదించు కోని వస్తామని అను కోంటు వెల్లడానికి సిద్దమై నకిలి గల్ఫ్ ఎజెంట్‌లను నమ్మి లక్షలు ఇచ్చి అనేక మంది గల్ఫ్ కార్మికులు మోసపోతున్న సంఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, మెట్‌పల్లి, కొరుట్ల డివిజన్‌లలో అనేక మంది గల్ఫ్ వెళ్లుతారు. కాగా గ్రామాలలో అనేక మంది గల్ఫ్ కార్మికులు గల్ఫ్ పోవడానికి సిద్దపడుతారు. ఈ నెపథ్యంలో కొందరు నకిలి గల్ఫ్ ఏజెంట్లు ఇ దే అవకాశంగా భావించి గల్ఫ్ వెల్లే వ్యక్తుల వద్ద విసా తెప్పిస్తా మని అంత మాబ ాద్యత అని చెప్ప లక్షలలో కర్చు ఉంటదని చెప్పుతారు. ముందుగా నీవు గల్ఫ్ వెల్లడానికి మొదట మెడికల్ పరిక్షలు చేయాలి అని మొదట ల్యాబ్ వద్దకు తీసుకేల్లి అన్ని పరీక్షలు చేయిస్తారు. కొందరు ల్యాబ్ నిర్వహులు ఎలాంటి అనుమతులు లేకుండా ల్యాబ్ టెక్నిషన్ చేయకుండానే అసుపత్రులకు సంబందం లేకుండా ల్యాబ్‌లు నిర్విహిస్తుఉంటారు. వీరి వద్దకు నకిలి గల్ఫ్ ఎజెంట్లు గల్ఫ్ కార్మికుల పిట్, అన్ పిట్ దృవపత్రాలు ల్యాబ్ నిర్వాహకులు ఇస్తుంటారు. కాని ల్యాబ్ వాల్లు ఇచ్చే దృవపత్రం తో పిట్ లేకున్న నీవు పిట్ నెస్ ఉన్నావు అంటూ లక్షలలో డబ్బులు వసూలు చేస్తుంన్నారు. ఈల ల్యాబ్ ల నిర్వాహులు, గల్ఫ్ ఏజెంట్లు కుమ్మకై పిట్ నెస్ లేకున్న ఫిట్ నేస్ ఉన్నావని కార్మికులకు తెలిపి లక్షలలో వసూలు చేస్తు అమయాక ప్రజలకు మోసం చేస్తున్నారు. అంతే కాకుండా అనేక మంది గల్ఫ్ వెలుతావని లక్షలలో అప్పులు చేసి నకిలి ఎజెంట్లకు అప్పజెప్పగా ఎజెంట్లు రేపు మాపు పంపిస్తామని అంటు నెలలు గడుపడంతో విసిగి పోయి ఎమి చేయలేని పరిస్థితలో ఉన్నారు. ఇలా జిల్లాలో ఎనేక మంది నకిలి గల్ఫ్ ఎజెంట్లు పుట్ట గోడుగుల్ల పుట్టుక వచ్చి అమయక ప్రజలను మోసం చేస్తున్నారు. కొందరు లైసన్స్‌లతోని గల్ఫ్ దేశాలు వెల్లడానికి పూర్తి అనుమతులు తీసుకోని కార్మికులకు,దేశ విదేశాలకు వెల్లే వారికి విసా ఇప్పించి ఉద్యోగం కల్పిస్తున్నారు. కొందరైతే ఎలాంటి అనుమతులు లేకుండా నే గల్ఫ్ దేశాలు పంపిస్తామని గ్రామాలు తీరుగుతూ అమాయక ప్రజలను మచ్చిగ చేసుకోని ముందుగా మొడికల్ దృవపత్రం తీసుకోవడానికి ఒక 50 వేలు తీసుకోంటారు. అనంతరం అనకిలి ఎజెంట్‌కు తెలిసిన ల్యాబ్ లో గల్ఫ్ వెల్లె కార్మికులవి రక్త, మూత్ర పరిక్షలు చేయిస్తారు. ఈ ల్యాబ్ పరీక్షలలో కొందరు అన్ పిట్ గా తెలుతుంది. ఈ విషయం సంభందిత వ్యక్తికి చెప్పక నిన్ను దేశం పంపిస్తామని డబ్బులు కట్టాలని అంటు పెద్ద మొత్తంగా వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నాప్పటికి సంబందిత అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అనేక మంది అమాక ప్రజలు అర్థింక నష్ట పోతున్నారు. అంతేకాకుండా అప్పులు తెచ్చి తెచ్చిన డుబ్బులు కట్టలేక అత్మహత్యలు చేసుకున్న సంఘటలు అనేకంగా ఉన్నాయి. కాగా కొంత కాలం నుండి గల్ఫ్ ఎజెంటుగా చాలమని అవుతున్న ఓ వ్యక్తి అనేక మంది అమాయక ప్రజల వద్ద దేశం పంపిస్తానని మొత్తం నేనే చూసుకుంటానని మెడికల్ దృవపత్రం అన్ ఫిట్ అని వచ్చినప్పుటికి మెడికల్ దృవపత్రం బాగనే ఉన్నదని డబ్బులు తేస్తే విసా తెప్పిస్తానని మాయ మాటలు చెప్పి ధర్మపురి రోడ్ ప్రాంతంలో ఉండే ఓ వ్యక్తి సూమారు 3 కోట్ల రూపాలయల వరకు వసూలు చేసి ఎవరి చెప్పా పెట్టకుండా అదివారం ఏటో వేల్లి పోయాడు. ఇట్టి విషయం తెలుసుకున్నా సదరు వ్యక్తికి డుబ్బలు ఇచ్చిన బాదితులు లబో దిబో మంటున్నారు.ఇలా గల్ఫ్ ఎజెంట్లు, ల్యాబ్ నిర్వాహకులు కుమ్మకై గల్ఫ్ కార్మికులను డబ్బులు దండుకోని మోసాలు చేస్తున్న సంభందిత అధికారులు మాత్రం ఎమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని బాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అమాయక ప్రజాలను, గల్ఫ్ కార్మికులను మోసం చేస్తున్న ల్యాబ్ నిర్వహకులను,నకిలి గల్ఫ్ ఎజెంట్‌లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ కన్నుమూత





**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**
ప్రజా చైతన్య గాయకుడు, ప్రజా యుద్దనౌక గద్దర్(74) ఇకలేరు ఆదివారం మధ్యాహ్నాం హైదరాబాదులోని అపోలో హాస్పిటలల్‌లో తుది శ్వాసను విడిచారు. ఆయన రాసిన పాటలు, కట్టిన బాణీలు, ఆయన పాడే విధానమే ప్రజా క్షేత్రంలో ప్రాచుర్యం పొందేలా చేశాయి. విప్లవ కవిగా ప్రజా సమస్యలపై ఆయన స్పందించిన తీరే ఆయన్ని ప్రజలకు దగ్గర చేసింది.

**-గద్దర్ కుటుంబ నేపథ్యం.....**

గద్దర్ మెదక్ జిల్లాలోని తూప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ, శేషయ్యలకు 1949లో ఒక దళిత కుటుంబంలో జన్మించాడు. తల్లిదండ్రులు ఆయనకు పెట్టిన పేరు గుమ్మడి విట్టల్ రావు, విద్యాభ్యాసం నిజామాబాదు జిల్లా మహబూబ్ నగర్ కొనసాగింది. ఇంజనీరింగ్ విద్య హైదరాబద్‌లో జరిగింది.

**-ప్రజా క్షేత్రంలోకి ఎలా వెళ్లాడు...**

**గద్దర్ అని పేరు ఎలా వచ్చింది....**

1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నాడు.తెలంగాణ భావ వ్యాప్తి కోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేశారు. దీని కొరకు ఆయన బుర్రకథ ఎంచుకున్నాడు. ఆయన ప్రదర్శనను చేసిన సినిమా దర్శకులు బి.నరిసింగరావు భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ప్రతి ఆదివారం ఆయన తన ప్రదర్శనలు ఇచ్చే వాడు. 1971లో బి.నరసింగరావు ప్రోత్సాహంతో మొదటి పాట "ఆపర రిక్షా" రాశాడు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది. ఆయన అసలు పేరు గుమ్మడి విట్టల్ రావు. కుటుంబ నియంత్రణ, పారిశుధ్యం వంటి అనేక సామాజిక విషయాల గురించి ఆయన బుర్రథలను తయారు చేసుకోని ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించేవాడు. ఆ తర్వాత అతను అనేక పాటలు రాశాడు. 1972లో పల్లెల్లో జరుగుతున్న ఆకృత్యాలను ఎదురించేందుకు జన నాట్య మండలి ఏర్పడింది. ఇది దళితులను మేల్కొలిపేందుకు వారిని చైతన్య పరిచేందుకు ఏర్పడింది తర్వాత కాలంలో ఆయన అందులో చేరాడు.

**-గద్దర్ ఉద్యోగ జీవితం....**


1975లో గద్దర్ బ్యాంక్ రిక్రూట్‌మెంట్ పరీక్షను రాశాడు. ఆయన కెనరా బ్యాంకులో క్లర్క్‌గా చేరాడు. తర్వాత అతను విమలను వివాహం చేసుకున్నాడు. వారికి ముగురు పిల్లలు, సూర్యడు, చంద్రుడు(2003లో అనారోగ్యంతో మరణించారు), వెన్నెల. మా భూమి సినిమాలో సాయుధ పోరాట యోధుడు యాదగిరి పాత్రలో నటించి యాదగిరి పాడిన బండెనక బండి కట్టి అనే పాటను ఆయనే పాడి ఆడాడు. 1984లో ఆయన క్లర్కు ఉద్యోగానికి రాజీనామా చేశాడు. 1985లో జన నాట్య మండలిలో చేరాడు. ఒగ్గు కథ, బుర్ర కథ, ఎల్లమ్మ కథల ద్వారా గ్రామీణ ప్రజల్లోకి వెళ్లాడు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, బీహార్ రాష్ట్రాల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. కింద గోచి ధోతి, పైన గొంగళి ధరించేవాడు. ఆయన పాడే పాటలకు ప్రజల్లో చైతన్యం కలిగిస్తుంటాయి. దళిత పేదలు అనుభవిస్తున్న కష్ట, నష్టాలను ఆయన బృందం కళ్లకు కట్టినట్టుగా పాటలు, నాటకాల రూపంలో తెలియజెప్పేవారు. ఆయన పాటలు వందలు, వేలు కాసెట్‌లుగా, సిడిలుగా రికార్డ్ అయ్యి అత్యధికంగా అమ్ముడుపోయిన సందర్భాలెన్నో. 1991లో జన నాట్య మండలి ఆధ్వర్యంలో గద్దర్ హైదరాబాద్‌లో నిజాం కాలేజి గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ భహిరంగ సభకు 2లక్షల మంది ప్రజలు హాజరయ్యారంటే ఆ రోజుల్లో ప్రజాక్షేత్రంలో ఆయన పాటకు ఉన్న విలువ అవగతం అవుతుంది. 1997లో ఆయన పై కాల్పులు జరిగాయి. ఆయన శరీరంలోకి అనేక బుల్లెట్లను మాత్రం డాక్టర్‌లు తొలగించలేదు. అది తొలగిస్తే ఆయన ప్రాణాలకే ప్రమాదమని వదిలేశారు. ఆయన ఒంట్లో బుల్లెట్ బాధిస్తున్నప్పటికి ప్రజా క్షేత్రంలో చివరి శ్వాస వరకు ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తునే ఉన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన రాసిన పాటలు, ఆయన గలం అజరామరంగా నిలిచే ఉంటాయి.




## కన్నెపల్లిలో బంజరు దొడ్డిగా మారిన ప్రభుత్వ పాఠశాల

**-పట్టించుకొని అధికారులు**

కన్నెపల్లి, ప్రభాతవార్త



పశువులు రోడ్లపై తిరగడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. మూగ జీవాలు రోడ్లపై పడుకోవడంతో వాహనదారులు తిప్పలు పడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులకు ఈ విషయం తెలిసిన పట్టించుకోకపోవడంతో పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని గ్రామంలో తిరుగుతున్న పశువులను బంజరు దొడ్డి కబ్జాకు గురికావడంతో పశువులను స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తొలి పంచాయతీ కారోబార్‌తో జరిమానా విధిస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో కన్నెపల్లి ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బందితో పశువులను గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలోకి తీసుకువచ్చారు. రెండు రోజుల క్రితం పోలీసులు గ్రామ పంచాయతీ అధికారులు డప్పు చాటింపు చేసిన యజమానులు ఎవరు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు గ్రామ పంచాయతీ సర్పంచ్ పట్టించుకోవడం విడ్డూరం. గతంలో ఉన్న బంజర దొడ్డి కబ్జాకు గురైన సర్పంచ్ పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై సర్పంచ్‌ని వివరణ కోరగా అసలు ఈ గ్రామంలో ప్రభుత్వ పరంగా బంజరు దొడ్డి అనేది లేదని బదిలీస్తూ నాకు దానికి ఎటువంటి సంబంధం లేదని బదులు ఇవ్వడం గమనార్హం. మూగజీవాల యజమానులకు రోడ్డుపై తిరుగకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని చెబుతూ, ఆక్రమణకు గురైన బంజర్ దొడ్డిని గ్రామపంచాయతీకి అప్పచెప్పాలని ప్రజలు పేర్కొంటున్నారు. కన్నెపల్లి మండల ప్రతినిధి కన్నెపల్లి మండల ఎస్ఐ నరేష్‌కు చరవాణి ద్వారా వివరణ అడగగా కన్నెపల్లిలో వాహనదారులకు ఇబ్బంది కలిగేలా పశువులు రాత్రి సమయాల్లో రోడ్లపై తిరుగున్నాయి. గ్రామస్తులకు పలు మార్లు చెప్పిన ఎవ్వరూ పట్టించుకోలేదని ఊర్లో దొడ్డి లేకపోవడంతో పాఠశాలకు తరలించాము అని పేర్కొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**
స్వరాష్ట్ర సాధనే ఊపరిగా చివరి వరకు పోరాడిన మహానుబావుడు ప్రొఫేసర్ జయశంకర్ సార్ అని ఆయన కన్న కలల సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు పర్శ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం భారత జాగృతి 17వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పర్శ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రొఫేసర్ జయశంకర్ సార్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనే ఊపిరిగా, చివరి వరకు పోరాడిన మహనుబావుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. ఆయన రగిలించిన భావజాల వ్యాప్తే నేటి తెలంగాణ సాధ్యపడిందని అన్నారు. 2006లో జయశంకర్ సార్ స్పూర్తితో తెలంగాణ జాగృతిని కల్వకుంట్ల కవిత స్థాపించడం జరిగిందని అన్నారు. నేటి వరకు తెలంగాన సంస్కృతి సంప్రదాయాలు కాపాడడంలో ముందుంటుందని అన్నారు. తెలంగాణ యువత కూడా ఆయన కన్న కలల సాధనకై కృషిచేయాలని అన్నారు. జాగృతి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ తాలూకా అధ్యక్షులు డోకె దామోదర్, జిల్లా మహిళా కన్వీనర్ మాచర్ల వినోద, తాలూకా మహిళా కన్వీనర్ మల్లీశ్వరి కాగజ్‌నగర్ మండల కన్వీనర్ శ్రీనివాస్, విద్యార్థి విభాగం కన్వీనర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ప్రొ.జయశంకర్ సార్ జయంతి వేడుకలు

మెట్‌పల్లి – ప్రభాతవార్త :



పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్రొ.జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపన్యాసకులు ముందుగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ ప్రొ.జయశంకర్ సార్ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన వ్యక్తి అని, ఈనాడు ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొ.జయశంకర్ సార్ చేసిన నిరంతర కృషిని, ఆయన దృఢ సంకల్పాన్ని రాష్ట్ర ప్రజలు ఎప్పుడీ మరిచిపోరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి చిలుకమారి శ్రీనివాస్, కట్ట జగపతి, కె.రాజేశ్వర్‌రావు, వెంకటేష్, ఉపన్యాసకులు, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి ప్రొ.జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి పలువురు వక్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విశేష కృషి చేసిన ప్రొ.జయశంకర్ సార్ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయికుమార్, దురిశెట్టి రాజేశం, విష్ణువర్ధన్, రాజు, ఉప్పులోటి నారాయణ, దురిశెట్టి రవీందర్, నాగ శ్రీనివాస్, భాస్కర్, సత్యనారాయణ, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘ మల్లాపూర్ కన్వీనర్‌గా గంగాధర్

మల్లాపూర్ – ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం మల్లాపూర్ మండల కన్వీనర్‌గా మండలంలోని పాతదాంరాజ్‌పల్లి గ్రామానికి చెందిన మామిడాల గంగాధర్ నియమక మయ్యారు. ఇట్టి నియమక పత్రాన్ని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డు దేవయ్య ఆదివారం మంజూరు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమకమైన గంగాధర్ మాట్లా డుతూ సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## కూరగాయల వ్యాపారస్థులకు రైతులకు గొడుగుల పంపిణీ

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లోని కూరగాయల మార్కెట్‌లో కూరగాయల చిరు వా ్యపారస్తులకు, రైతులకు బిజెపి పువ్వుతో కూడిన గొడుగులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్‌లు కార్యకర్తలతో కలిసి ఆదివారం పంపిణీ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కూరగాయాల మార్కెట్‌లో చిరు వ్యాపారులు, కూరగాయాలమ్మే రైతులు చాలా ఇబ్బందులకు గురవ్వగా ఇట్టి సంఘటనను చలించి మానవతా దృక్పతంతో వరా ్షల బారిన పడకుండా గొడుగులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొల్లెపు శ్రీనివాస్, యాదగిరి బాబు, మద్దెల లావణ్య, బొడ్ల నరేష్, బొడ్ల గౌతమ్, కొయ్యల లక్ష్మణ్, గొపనవేని రమేష్, కలిగోట శ్రీకాంత్, నంద కిషోర్, నందు, శ్రీనివాస్, సుద్దవేని మహేష్, తిరుమల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాయకుడు,యుద్ధనౌక గద్దర్ మృతి బాధాకరం

### - పోలాడి రామారావు

మానకొండూర్, ప్రభాతవార్త :

తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తన ఆటపాటలతో ఉద్యమానికి ఊపు తెచ్చిన బడుగు బలహీన వర్గాల విప్లవ స్ఫూర్తి, ప్రశ్నించే గొంతుక, ప్రజా యుద్ధనౌక గద్దర్ యావత్ తెలంగాణ ప్రజానికానికి తీరని లోటని రైతుప్రజా సంఘాల నాయకుడు పోలాడి రామారావు తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేసి ఆదివారం అశ్రు నివాళులర్పించారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గ పాల్గొని కీలక పాత్రపోషించిన, మలివిడత తెలంగాణ ఉద్యమంలో అమ్మాతెలంగాణమా, పొడుస్తున్న పొద్దుమీద పోరు తెలంగాణమా లాంటి పాటలు పాడి ఉద్యమానికి ఊపుతెచ్చిన ప్రజా నాయకుడు గద్దర్ మరణంతో తెలంగాణ సమాజం దుఃఖ సాగరంలో మునిగిపోయిందని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. 1987లో కారంచేడులో దళితుల ఊచకోతపైన నకిలీ ఎన్‌కౌంటర్‌లపైన ఉద్యమించిన ప్రశ్నించే గొంతుక, మాభూమి సినిమాలో బండెనక బండికట్టి లాంటి పాటలు, నీపాదంమీద పుట్టుమచ్చనయి లాంటి పాటలు పాడిన సామాజిక స్ఫూర్తినింపిన ప్రజానాయకుడు గద్దర్ అని కొనియాడారు. గద్దర్ లాంటి నాయకుడు భావి తరాలకు ఆదర్శం అని ఆయన ఆశయాలను, లక్ష్యించిన గమ్యాన్ని మనమందరం ఆచరించాలని పోలాడి రామారావు పేర్కొన్నారు.

## పపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

ఈనెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని ఆదివాసి నాయకులు పిలుపు నిచ్చారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆదివాసి భవనంలో మండలంలోని ఆదివాసీలు సమావేశం నిర్వహించారు.

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం

జగిత్యాల,ప్రభాతవార్త :



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధరూర్ క్యాంపులోని అసోసియేషన్ పట్టణ కార్యాలయంలో ఆదివారం స్నేహితుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసి కేక్‌ను మిత్రులందరూ సంయుక్తంగా కట్‌చేసి, స్వీట్లు పంచుకొంటూ ఒకరినొకరు స్వీట్‌లు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కష్టసుఖాల్లో అండగా ఉంటున్న పలువురు స్నేహితులను సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సన్మానించి, మెమెంటోలు, కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ పురాణాల్లో స్నేహం అంశాలను ప్రస్తావిస్తూ కృష్ణుడు–కుచేలుడు, దుర్యోధనుడు–కర్ణుడు, రాములు–సుగ్రీవుడుల స్నేహాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షులు పిసి హన్మంత్‌రెడ్డి, బొల్లం విజయ్, సింగం గంగాధర్, కోశాధికారి వి.ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు పి.సతీష్‌రాజు, కార్యదర్శి మానాల కిషన్, నాయకులు అశోక్‌రావు, సయ్యద్ యూసుఫ్, సత్యనారాయణ, ఎండి ఎక్బాల్, కొండాపూర్ యాకూబ్, బి.రాజేశ్వర్, ఉప్పుగుళ్ల మురళీధర్, వై.వేణుగోపాల్‌రావు, నారాయణ, దేవేందర్‌రావు, గంగాధర్, గంగారెడ్డి, శివనాందం, రాజ్‌మోహన్, సైఫొద్దీన్, త్యాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం

జగిత్యాల,ప్రభాతవార్త :

కరీంనగర్ రోడ్డులోని వాసవి కళ్యాణమండపంలో గత సోమవారం ప్రారంభమైన భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం ఆదివారం రుక్మిణి కళ్యాణంతో ముగిసింది. శృంగేరి శారదా పీఠం ఆస్థాన పౌరాణికులు, ప్రవచన నిధి, బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపెల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రిచే ఎంతో అద్భుతంగా ప్రవచనాలు జరిగాయి. ఆదివారం చివరి రోజు రుక్మిణి కళ్యాణ ఘట్టాన్ని, శ్రీకృష్ణ కుచేల స్నేహం గురించి ఎంతో చక్కగా వివరించారు. భాగవత సప్తాహం వింటుంటే వింటున్నట్లుగా కాకుండా మస్తున్నట్లుగా అనుభూతి కలిగింది. రుక్మిణీ కళ్యాణం అనంతరం నిర్వాహకులు ఊటూరి అశోక్‌బాబు, రమాదేవి, దంపతులు భక్తులందరికీ రుచికరమైన భోజనం వడ్డించారు. దాదాపు రెండు వేల మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందుత్వం గురించి, ధర్మ పరిరక్షణ గురించి, గురూజి ఎంతో చక్కగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఊటూరి ఓంకార్ నాథ్, నవత, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, బొల్లం చంద్రప్రకాష్, రేవతి, బొల్లం వంశీకృష్ణ, స్పందన, రేణికుంట రామారావు, శ్రీదేవి, రేణికుంట ఉమాశంకర్, సృజన, చెట్ల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యపై సినిమా నిర్మిస్తాం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అంటూ తెలంగాణ ప్రజల కోసం ప్రాణాలను అర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యపై సినిమా నిర్మిస్తామని వర్గాలకు చెందిన కుల సంఘాల జిల్లా అధ్యక్షులు, ప్రజాసంఘ నాయకులు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు అన్నారు. జగిత్యాల పట్టణంలోని బిఎల్ మినీ ఫంక్షన్‌హాల్ హనుమాన్‌వాడలో దొడ్డి కొమురయ్య సొసైటీ దొడ్డి కొమురయ్య మూవీ నిర్మాణ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ తొలి ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణలో ఉన్నవీరుల చరిత్రలు బయటికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దొడ్డి కొమురయ్య చిత్రానికి అన్ని వర్గాల ప్రజలుమద్దతు పలకడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా అన్నికుల సంఘాల జిల్లా అధ్యక్షులు, ప్రజాసంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎం.సేనాపతి దొడ్డి కొమురయ్యపై సినిమా తీయడం నిజంగా మంచి ప్రయత్నం అని అన్నారు. దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య మూవీ నిర్మాణానికి సపోర్టుగా తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అన్ని కులాలతో, ప్రజా సంఘాలతో అన్ని వర్గాల ప్రజలతో కలిసి జిల్లా కమిటీలు వేస్తున్నామని అన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దామని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పిడుగు రామస్వామి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి సదానందం, గుర్రాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షుడు సిరాజ్, యూనిట్ అధ్యక్షుడు కె.రమేష్, అసోసియేట్ అధ్యక్షురాలు అమల మేరీ, సభ్యులు భీంరావు, సుభాష్ సింగ్, నర్సయ్య, లూరథమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, ధార్మిక క్షేత్రంలోని చిత్రాలతో చీర...

- వెండి, పట్టు దారాలతో చేనేత మగ్గంపై నేసిన యువ దంపతులు
- చీరకు రెండు వైపుల బాడర్లో కమాన్..సింహం..కోడె మొక్కు చిత్రాలు
- జిల్లా గుర్తింపు కోసమే చీరను రూపొందించాం...వెల్ది హరిప్రసాద్

సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 06, ప్రభాతవార్త ః



కార్మిక, దార్మిక క్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చిత్రాలను చీరపై అద్బుతంగా నేశారు ఆ యువ కార్మిక దంపతులు. సిరిసిల్ల బ్రాండ్ గుర్తుండేలా ఈ చీరను రూపొందించారు. నేత కార్మికుల పని తనం ఉట్టి పడేలా నూలు వడుకుతున్న విదానం బుట్టా రూపంలో...వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రత్యేకత అయిన కోడెమొక్కు...నంది కమాన్ చిత్రాలు వచ్చేలా తయారు చేశారు. గతంలో అగ్గిపెట్టెలో ఇమిడే చీర, సూది, దబ్బనంలో ఇమిడే చీరలు, జి20 లోగో, తెలంగాణ లోగో, కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రాలు, చేనేత మగ్గంపై పట్టు పీతాంబరం చీరనేసి భద్రాద్రి సీతమ్మవారికి ప్రభుత్వం తరపున అందించాడు యువ నేత కళాకారుడు ఎల్ది చక్రపాణి. సిరిసిల్ల పట్టణంలో నేత కళకారునిగా పేరొందిన చక్రపాణి అతని బార్య రేఖ దంపతులు కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మిక, దార్మిక క్షేత్రంలోని చిత్రాలను డిజైన్ చేసి చీరను మగ్గంపై రూపొందించారు. ఈ చీర రెండు పక్కల బాడర్లో వేములవాడ కమాన్ 108 సార్లు, కమాన్‌లోని సింహం, నెమలి 108 సార్లు వచ్చేలా తయారు చేశారు. చీర పల్లులో కమాన్‌లు 56, సింహాలు 56 రావడంతో పాటు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడె మొక్కు విదానం చిత్రాలను చీరపై ఎనిమిది సార్లు వచ్చేలా నేశారు. కార్మిక క్షేత్రమైన సిరిసిల్ల నేతపని ఉట్టిపడేలా నూలు వడుకుతున్న తీరును బుట్టా రూపంలో 280 సార్లు వచ్చేలా తయారు చేశారు. ఈ మొత్తం 723 గ్రాముల బరువు, ఇందులో 226 గ్రాములు వెండి పోగులు, పట్టు దారం 497 గ్రాములున్నాయి. ఈ చీర బోలా శంకరుని నీలపు రంగులో ఉండేలా తయారు చేయడం ప్రత్యేకత. పోచంపల్లి, గద్వాల్, నారాయణ పేట్ ఇలా ఊరుకో ప్రత్యేకమైన చీరలు ఉన్నాయని అలాగే రాజన్న సిరిపట్టు పేరుతో శాశ్వతంగా సిరిసిల్ల ప్రత్యేక గుర్తింపు కోసమే ఈ చీరను మగ్గంపై నేశామని ఆ దంపతులు వెల్ది రేఖ హరిప్రసాద్‌లు తెలిపారు. ఈ చీర నేయడానికి 45 వేల రూపాయల వరకు ఖర్చు అయింది.




## బిసీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో... ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 06, ప్రభాతవార్త ః



తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలను బిసీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని బిసీ భవనంలో బిసీ సంక్షేమ సంఘం, బిసీ విద్యార్ధి సంఘం సంయుక్తంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. నదుల అనుసందానంపై కృషి చేశారని అలాంటి మహనుబావుని జ్ఞాపకార్థం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అని పెట్టిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు హన్మాండ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్, బిసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ కంచర్ల రవిగౌడ్, నాయకులు రుద్రవీణ సుజిత్, నవీన్, అఖిల్, శ్రీదర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదం


గంభీరావుపేట, ప్రభాతవార్త:



చదువుతో పాటు విద్యార్థులు ఆటపాటలలో రాణించాలని, క్రీడలు శారీరక వృద్ధికి, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. ప్రొఫోసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని గంభీరావుపేట మండలం రాజుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రయిన క్రీకెట్ కిట్‌లు, విద్యార్థినిలకు వాలీబాల్ కిట్టను పంపిణీ చేశారు. చదువుకునే రోజులలో క్రీడలు అంటే ఎంతో ఇష్ట పడేవాడినని పిల్లలను క్రీడలలో ప్రొత్సహించాలనే లక్ష్యంతో విద్యార్థులకు క్రీడా కిట్లు అందచేసినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థీ చదువుతో పాటు క్రీడలలో రాణించాలని, క్రీడలు పోటీ తత్వాన్ని స్నేహ భావాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో యూత్ నాయకులు మహేష్, భరత్, రాజేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత, మలిదశ ఉద్య సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు మండల విశ్వబ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. విశ్వబ్రాహ్మణ కమిటీ మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజ్‌కుమార్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల్లో జయశంకర్ గారి జీవిత చరిత్రను ప్రచురించాలని, ప్రతి మండల కేంద్రంలో వారి విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. అనంతరం సుందరగిరి గ్రామంలో జయశంకర్ చిత్రపటాన్ని కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్‌కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, కమిటీ ప్రధాన కార్యదర్శి సదాచారి, కోశాధికారి వేణుమాధవ్, కమిటీ నాయకులు బాలకృష్ణచారి, బ్రహ్మాచారి, సదాచారి, వెంకటచారి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాజకీయాలకు అతీతంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 13న కోరుట్లలో నిర్వహిం చతలపెట్టిన పద్మశాలి ఆత్మగౌరవ సభను విజయ వంతం చేయాలని మం డల పద్మశాలి సంఘం అధ్యక్షులు మెరుగు నాగభూషణం పిలుపునిచ్చారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. వేలాది మంది పద్మశాలిలు సభకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు యెల్లే బాబురావు, యెల్లే బాలకృష్ణ, దేవేందర్, శ్రీగాధ గణేష్, మేర్గు అంజయ్య, దేవయ్య, దేవసాని దేవయ్య, వాసం రాజు, సత్యం, శ్రీనివాస్, గోవర్ధన్, లక్ష్మీనారాయణ, శివరాత్రి రమేష్, సత్యనారాయణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో కాంగ్రెస్ నాయకుల నిరసన

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు మాట్లాడారని నిరసిస్తూ మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ రహదారిపై ఆదివారం కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రేస్ నాయకులు మానకొండూర్ ఎమెమల్యే రసమయి బాలకిషన్ దిష్టిబొమ్మ దగ్ధం చేయబోగా స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు కాంగ్రేస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మర్రి ఓదెలు, మల్లికార్జున్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని మార్కెట్ కమిటి కార్యాలయంలో తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం మార్కెట్ కమిటి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మార్కెట్ కమిటి చైర్ పర్సన్ లోక నిర్మల మాట్లాడుతూ జయశంకర్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ప్రజలకు క్లుప్తంగా వివరించిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, డైరెక్టర్లు మంత్రి వేణుగోపాల్, వెల్మ సత్యనారయణ రెడ్డి, మడిగల తిరుపతి, ఏడుమ్యాకల పద్మ, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు పన్నాటి గంగాధర్, బోగ లక్ష్మీనారయణ, బత్తుల ప్రధీప్, ఎలుగు లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త:



చందుర్తి మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సిరిసిల్ల అశోక్‌ను చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆధివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నాగం కుమార్ మాట్లాడుతూ పోలీస్ శాఖ అధికార పార్టీకి తలొగ్గకుండా అన్ని పార్టీలకు సమన్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులకు ఎల్లవేళల సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, నాయకులు పులి సత్యం, మధు, దారం చంద్రం, ధర్మపురి, శ్రీనివాస్, సంతపురి బాలకృష్ణరెడ్డి డెబ్బటి వెంకటేష్, అంజయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డికి రాజన్న ప్రసాదం

చందుర్తి, ప్రభాతవార్త:



కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డికి ఆదివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసాదాన్ని అందచేశారు. సిరిసిల్ల జిల్లా బీజేపీ పార్టీ ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డికి స్వామివారి ప్రసాదాన్ని అందచేసి కుండువతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్న ధీమా వ్యక్తంచేశారు.

# వృద్ధాశ్రమంలో పండ్లు, దుప్పట్లు పంపిణీ చేసిన కనుకుల సంజీవరెడ్డి

ప్రభాతవార్త, ఇల్లందకుంట:

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీరామసాయి వృద్ధాశ్రమంలో ప్రభుత్వ న్యాయవాది కనుకుల సంజీవరెడ్డి వృద్ధులకు పండ్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. వృతి రీత్యా న్యాయవాది అయిన సంజీవ రెడ్డి తన వద్దకు వచ్చే నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలు అందించడమే కాకుండా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజంలో తన వంతు పాత్రను పోషిస్తు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగా శ్రీరామసాయి వృద్ధాశ్రమం మేనేజర్ ఆదిరెడ్డి ఇల్లందకుంటలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించాలని కోరగా ఆదివారం సందర్శించడమే కాకుండా అందులో ఉంటున్న వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్కరి బాధ చూస్తే తన మనస్సు చలించి పోతుందని, కనిపెంచిన తల్లిదండ్రులను కొందరు ఇంట్లో నుండి పంపించగా, మరికొందరు ఉద్యోగ రిత్యా వేరే ప్రదేశాలలో ఉంటూ తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించారని అన్నారు. ఇక్కడ వారికి అన్ని సౌకర్యాలను అందించినప్పటికి తమకు తమ పిల్లలతో బంధువులతో ఉండాలని ఉందని వృద్ధులు తమ బాధను వ్యక్తం చేశారాన్నారు. కుటుంబ సమస్యల కారణంగా పిల్లలు వారి తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించి వారి శేషజీవితంలో వారికి దుఃఖాన్ని మిగల్చకూడదని, మిమ్మల్ని చూసి మీ పిల్లలు కూడా ఇదే రీతిలో మిమ్మల్ని కూడా వృద్ధాశ్రమానికి పంపే పరిస్థితులు వస్తాయని, కావున తల్లిదండ్రులను వృద్ధాశ్రమానికి పంపకుండా వారిని సంతోషపెట్టే రీతిలో అదే ఖర్చుతో ఒక ఆయాని ఏర్పాటే చేసి తమ ఇంట్లోనే చూసుకుంటూ వారి చివరి క్షణాలలో వారికి ఆనందాన్ని, అనుభూతిని అందించాలన్నారు. భవిష్యత్తులో ఈ వృద్ధాశ్రమానికి మరింత తనవంటు సహాయసహకారాలను అందిస్తానని తెలిపారు. తన ప్రతీ జన్మదినానికి రాచపల్లి పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులకు ప్రథమ స్థానానికి రూ.5016, ద్వితీయ స్థానానికి రూ.3016 అందిస్తున్నాని అన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో నాలుగు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు నరేందర్‌రెడ్డి, కుమార్‌లు, రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# స్వయంభు ఆలయ అభివృద్ధికి టిటిడి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ స్వయంభు హనుమాన్ ఆలయం అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.10లక్షలను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కేటాయించినట్లు ఆలయ కమిటి సభ్యులు ఆదివారం తెలిపారు. కాగా టిటిడి అధికారులు ఆదివారం ఆలయాన్ని పరిశీలన చేసి ఆలయంలో చేపట్టే అభివృద్ధి పనుల వివరాలు ఆలయ కమిటి సభ్యుల నుండి సేకరించారు. ఈ మేరకు ఆలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, ఆలయ కమిటి అధ్యక్షుడు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# శాలువాపై కెటిఆర్ చిత్రం..

సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 06, ప్రభాతవార్త :



వేలాది నేత కుటుంబాలకు భరోసా నిచ్చిన మంత్రి కెటిఆర్‌కు వినూత్నంగా తయారు చేసిన శాలువా, పూలమాల, బోకే ఇవ్వనున్నారు. ఆకలి చావులు, ఆత్మహత్యలతో తల్లడిల్లిన సిరిసిల్ల నేత కార్మికులకు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి ఆదుకున్న మంత్రి కెటిఆర్‌కు జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చీరల యారన్‌తో శాలువాను నేతన్నలు తయారు చేశారు. దీనిపై మంత్రి కెటిఆర్ చిత్రాన్ని రూపొందించారు. అలాగే నూలు, క్లాత్‌తో తయారు చేసిన పూలమాలను, బోకేను అందించనున్నారు. హైదరాబాద్‌లో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో సిరిసిల్ల నేతన్నలు శాలువా, పూలమాల, బోకేలను తయారు చేశారు. సోమవారం మంత్రి కెటిఆర్‌కు పూలమాల, శాలువా, బోకేలు ఇచ్చి సన్మానం చేసేందుకు నేత కార్మికులు సిద్దమయ్యారు.

# గద్దర్ మృతి తీరని లోటు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ప్రజా యుద్దనౌక గద్దర్ మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ గద్దర్ తెలుగు ప్రజల తరుపున చేసిన పోరాటం అలుపెరుగనిదని ఆయన తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పుడు విప్లవ పాటల రూపకంగా చిరస్మరణీయంగా నిలిచిపోతారాని, గద్దర్ కోరుట్ల నియోజకవర్గంలోని చెరుకు రైతుల తరుపున సిఎస్ఆర్ ఆధ్వర్యంలో ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని గత సంవత్సరం సందర్శించినప్పుడు షుగర్ ఫ్యాక్టరీని తెరిచే వరకు నిద్ర పోనని తన చివరి మాటగా అన్నట్లుగా గుర్తుకు చేవారు.

# నింగికేగిన ప్రజాయుద్ధనౌక..

## విప్లవ గ్రూపులో నెలరాలిన మూడోవ స్థంభం...

## హుజురాబాద్‌తో ఉన్న అనుబంధం.. గద్దర్ అన్న ఇక లేడు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ప్రజా యుద్దనౌకగా, అర్ధశతాబ్దం పాటు నాటి ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి ప్రత్యేక రాష్ట్రం వరకు ప్రజాయుద్దనౌకగా పీడిత ప్రజల పోరాట యోదునిగా, తన పాటలతో, తన ఆటలతో భారత దేశానికి సుపరిచుతుడైన ప్రజా గాయకుడు గద్దర్ ఆసుపత్రిలో మృతి చెందడాన్న వార్త హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో విషాదాన్ని నింపింది. జమ్మికుంటలో ఆనాటి ఆదర్శ డిగ్రీ కళాశాల పక్షాన 1984 నవంబర్ మాసంలో రాడికల్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర మూడోవ సభకు ఆనాడు గద్దర్ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. వేలాది మంది విధ్యార్థిలోకానికి ఆయన ఒక మార్గదర్శకుడైయ్యాడు.

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), ఆనాటి పీపుల్స్‌వార్ విప్లవ గ్రూపును సైదాంతికంగా ఏర్పాటు చేసిన నాలుగు ప్రధాన మూల స్థంబాలలో గుమ్మడి విఠల్ రావు అలియాస్ గద్దర్ మూడోవ వ్యక్తి, విప్లవ గ్రూపులో మొదటి స్థంభం కొండపల్లి సీతరామయ్య, రెండోవ స్థంభం కెజి సత్యమూర్తి, మూడోవ స్థంభం ప్రజా గాయకుడు గద్దర్ కాగా, నాలుగోవ స్థంభమైన ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి, నేడు మావోయిస్టు కేంద్ర కమిటీలో ప్రధాన భూమిక పోషిస్తున్నాడు. పై ముగ్గురు నింగికేగిసిపొయారు.

హుజురాబాద్ నియోజకవర్గంతో ప్రజాగాయకుడు గద్దర్‌కు విడదీయలేని బంధం ఉంది. ఈ ప్రాంత మావోయిస్టు అగ్రనేతలు నల్లా ఆదిరెడ్డి, శీలం నరేష్, బుర్ర చిన్నన్న అలియాస్ మాధవ్, సందె రాజమౌళి అలియాస్ ప్రసాద్, మాసాని రవీందర్, న్యాలకొండ రజిత అలియాస్ పద్మక్క, అనపూరం కొమురయ్య అలియాస్ ఎకేలాంటి ఎందరో మావోయిస్ట అగ్రనేతలకు హుజురాబాద్ ప్రాంతం నుండి గద్దర్‌కు విడదీయరాని బంధాలు ఉండేవి. మావోయిస్టు అగ్రనేతలు అమరలైనప్పుడు హుజురాబాద్ మండలం కొత్తగట్టు, దమ్మక్కపేట, జమ్మికుంట, మంగపేట, కమలాపూర్ ప్రాంతాలకు వచ్చి అమరులకు నివాళులు అర్పించారు. గద్దర్ జననాట్యమండలిలో అత్యంత ప్రజాధారణ పొందిన ఆయన ఇద్దరి శిష్యులు చెల్పూర్ గ్రామానికి చెందిన శనిగరం బాబ్జి, మొలుగూరి సాంబయ్యలు ఆయన శిష్యరికంలు జూనియర్ గద్దర్‌లుగా పేరు తెచ్చుకున్నారు. ఇటీవల సాంబయ్య ఆనారోగ్యంతో మృతి చెందగా చెల్పూర్‌కు వచ్చి ఆ కుటుంబానికి సానుభూతి తెలిపి, సాంబయ్య పేరున గద్దర్ స్వయంగా రెండు పాటలు పాడారు. హుజురాబాద్‌లో జెఎసి నేత, సీనియర్ పాత్రికేయుడు ఆవునూరి సమ్మయ్య భార్య మృతి చెందగా ఆమె సంతాప సభకు హజరైయ్యారు. జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్ ప్రాంతాలలో ఆయన జన నాట్యమండలి తరుపున ఆనాడు ఎన్నో కళా ప్రదర్శనలు ఇచ్చారు. గద్దర్ మరణాన్ని హజురాబాద్ ప్రాంత సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు, ప్రజలు గద్దర్‌తో ఉన్న జ్ఞాపకాలను నెమరువేసుకుంటున్నారు. హుజురాబాద్ ప్రాంతానికి గద్దర్ చిరస్మరణీయుడని ప్రజలు గొంతెత్తి చాటుతున్నారు. జమ్మికుంట గాంధీచౌక్‌లో ఆదివారం సాయంత్రం ప్రముఖ న్యాయవాది మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది లాయర్లు, జర్నలిస్టులు, వ్యాపార వాణిజ్య వర్గాలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గవర్నర్ కేంద్ర ప్రభుత్వం రబ్బర్‌స్టాంప్

## డాక్టర్ కవ్వంపల్లి శవాలపై చిల్లర రాజకీయాలు

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర గవర్నన్ తెలంగాణలో బిల్లును అధికారిక ఆమోదించకుండా స్వంత నిర్ణయాలను తీసుకుంటూ కేంద్ర ప్రభుత్వానికి రబ్బర్‌స్టాంపుగా రాష్ట్ర గవర్నర్ పనిచేస్తున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు మండిపడ్డారు. ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలోని సుడా క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరులు సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,సుడాచైర్మన్ జివి.రామకృష్ణారావు మాట్లాడుతూ మణిపూర్‌లో దేశ సైనికుని భార్యను నగ్నంగా ఊరేగిస్తూ అత్యాచారం జరిగిన సంఘటనపై ఇప్పటివరకు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ ఎందుకు నోరు విప్పడంలేదని ధ్వజమెత్తారు. బీజేపీ పాలనలో మణిపూర్‌లో సంఘటనలు జరిగితే బండి సంజయ్ మాట్లాడం చేతకాదని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికులకు జీతాలు ఇచ్చేది రాష్ట్ర భ్రుత్వమని, ఆర్టీసీ కార్మికులను కాపాడుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ మంచ ఆలోచనను రాష్ట్ర గవర్నర్‌ను ముందు పెట్టుకొని బిల్లు ఆమోదించకుండా బీజేపీ పార్టీ అడ్డుకుందని ఆరోపించారు. ఇటీవల బండి సంజయ్ ఢిల్లీ ఆపార్టీ నేతల కాళ్లు మొక్కడంకంటే, రాష్ట్ర గవర్నర్ కాళ్లుమొక్కి ఆర్టీసీ కార్మికుల బిల్లును ఆమోదించాలని ప్రాదేయపడితే కార్మికుల గుండెల్లో నిలిచేవాడని తెలిపారు. కల్వల ప్రాజెక్టు సుమారు 50ఏళ్ల క్రితం నిర్మించడం జరిగిందని, 3,500ఎకరాలకు నీరును అందించడం జరుగుతుందన్నారు. ఇటీవల భారీ వర్షాలకు ప్రాజెక్టు తెగడంతో రాష్ట్ర ఉప ప్రణాళిక అధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సతీష్‌రావు, కౌశిక్‌రెడ్డి మేము అందరం కలిసి పరిశీలించి రీ డిజైన్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినామని తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలకు రైతులు నష్టపోతే కేంద్రం నుంచి బండి సంజయ్ ఒక్క రూపాయి కూడా తీసుకురావడం చేతకాని దద్దమ్మ అని మండిపడ్డారు. బండి సంజయ్ పొలిటికల్ డ్రామాలు మానకొవాలని సూచించారు. డిసిపి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మనకొండూర్ నియోజకవర్గంపై అవగాహన లేకుండా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై విమర్శించడం, శవాలపై రాజకీయాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. సోమవారంపేట సర్పంచ్ ఆనంద్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందాడని మృతుని భార్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని విషయం తెలుసుకోకుండా కాంగ్రేస్ పార్టీ నాయకులు ప్రభుత్వంపై ఎమ్మెల్యే పై విమర్శించడం సరైనది కాదని సూచించారు. అనంద్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు ఎమ్మెల్యే రసమయి తన వంతుగా కేటీఆర్‌తో మాట్లాడి ఎల్ఓసి వచ్చే విధంగా కృషి చేశారని తెలిపారు. డాక్డర్ కవ్వంపల్లి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ నెల్లి , పిట్టల మధు, శ్యాంసోన్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పండి సందీప్, రామగిరి ఆంజనేయులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంత కర్త.. ఉద్యమ స్ఫూర్తి ప్రధాత

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమస్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కళాశాల కూడలిలో గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా,ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి,ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని,ఆయన దృఢ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదని ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్,బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,జిల్లాబిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు న్యాయవాది,జాజాల రమేష్,పట్టణ బిసి నాయకులు డబ్బుకొట్టు గోవర్ధన్ యాదవ్,చింత సురేష్,కాసారపు సాంబయ్యగౌడ్,మామిడి పెల్లి శ్రీకాంత్,మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యాదవ గర్జన సభను విజయవంతం చేయాలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు అన్ని రాజకీయ జనాభా దామాషా ప్రకారం రాష్ట్రంలో 20 శాతం ఉన్న యాదవ సామాజిక వర్గానికి అసెంబ్లీ టికెట్లు ఎమ్మెల్సీ పదవులు కేటాయించాలని యాదవ హక్కుల పోరాట సమితి గొల్లపల్లి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతియాదవ్ డిమాండ్ చేశారు.గొల్లపల్లి మండల కేంద్రంలోని వైశ్యభవన్లో నిర్వహించిన సమావేశంలో



ఈనెల 8న హైదరాబాద్లో ఇంద్ర పార్కులో యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే యాదవ గర్జన సభ వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అతిథిగా వచ్చిన యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్ల మధుకర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ విద్యార్థుల సంక్షేమం పారిశ్రామిక రంగంలో యాదవులు అభివృద్ధి చెందాలంటే వెంటనే యాదవ కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఏడాదికి పదివేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని గతంలో ఉన్న ఎస్ఎన్టి రిజర్వేషన్ను పునరుద్ధించాలని రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదుల గంగాధర్యాదవ్,గొల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి మారం మనోహర్యాదవ్,ఉపాధ్యాక్షులు నక్క లింగన్నయాదవ్, ముప్పిడి రవీందర్యాదవ్,ఎంపిటిసి లంబ లక్ష్మణ్యాదవ్,గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు గోపు రాకేష్యాదవ్,సింగారపు దొంగన్నయాదవ్,ఆవుల ప్రవీణ్యాదవ్, మారం కుమార్యాదవ్,చింతల లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అరవింద్గౌడ్ తండ్రిని పరామర్శించిన డిసిసి అధ్యక్షుడు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామ మాజీ సర్పంచ్ కసారపు అరవింద్గౌడ్ తండ్రి కసారపు రాజలింగు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా ఆదివారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్కుమార్ హైదరాబాద్లోని వారి నివాసంలో రాజలింగమును పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు నిశాంత్రెడ్డి,సర్పంచ్ గంగాధర్,సర్పంచ్ సత్యనారాయణగౌడ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెరవే ఆధ్వర్యంలో ప్రొ.జయశంకర్ సర్ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రచయితల వేదిక జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని ఎస్కెఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద జయశంకర్ సార్విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించినారు.అనంతరం తెరవే జిల్లా శాఖ అధ్యక్షుడు నాగారం డి.ప్రకాష్ మాట్లాడుతూ జయశంకర్ సర్ ఆశయాలను ప్రతిబింబించేలా కవులు,రచయితలు తమ రచనలను కొనసాగించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో తెరవే జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టావేణు,కార్య నిర్వాహక కార్యదర్శి డా.అరిగెల అశోక్,వార్డు కౌన్సిలర్ తోట మల్లికార్జున్ తోపాటు కవులు కొప్పుల వెంకటరమణ ,గోలి శ్రీలత,పడాల తిరుపతి, అంబారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ దామెర రాములు రచించిన 'నేను సావిత్రి బాయిపూలే మాట్లాడు తున్నాను',వనపట్ల రచించిన బహుజన బావుటా అనే పుస్తకాలను హోటల్ నిర్వహకు రాలు చిలువేరు శంకరమ్మ,క్షౌరశాల నిర్వాహకులు గంగిపల్లి రాములు చేతుల మీదుగా ఆవిష్కరించబడమైంది.అతి సామాన్యమైన జీవితం గడుపుతున్న తమ చేత పుస్తకాలను ఆవిష్కరింపచేయడం పట్ల వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధ్యక్షులు గోలి శ్రీనివాస్,ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.అరిగెల అశోక్,వార్డు కౌన్సిలర్ తోట మల్లికార్జున్,తెలంగాణ రచయితల వేదిక జిల్లాబాధ్యులు నాగారం డి.ప్రకాష్, కట్టావేణు,ఓదెల గంగారాం,కొప్పుల వెంకటరమణ,గోలి శ్రీలత,పడాల తిరుపతి, గాలిపెల్లి చోళేశ్వరచారిపాల్గొన్నారు.

# రెండో ఎఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలి

**రాష్ట్రప్రధాన కార్యదర్శి మధురిమ పిలుపు**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో గత 15 సంవత్సరాల నుండి నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న 4500 మంది రెండవ ఎఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని ఏఐటియుసికి అనుభందంగా కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్ర సెకండ్ ఎఎన్ఎం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎన్ఎంతో కలిసి మధురిమ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి విశ్వత గురవుతున్న సెకండ్ ఎఎన్ఎంలను ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడానికి కృషి చేయాలన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు సేవలందించిన హెల్త్ డిపార్ట్మెంట్ను ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు.ఒకే చదువు ఒకే పని చేసేటప్పుడు జీతంలో మాత్రం వ్యత్యాసాలు ఎందుకని ఆమె ప్రశ్నించారు.రాష్ట్రంలో పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంలందరినీ ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని కొంత కాలంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నట్లు ఆమె తెలిపారు.జనవరి 12వ తేదీనా ఇందిరాపార్క్ వద్దధర్నా,ఫిబ్రవరి 7వ తేదిన ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేయడం జరిగిందని,జులై 10వ తేదిన 3 వేలమందితో కమీషనర్ కార్యాలయం ముట్టడి తదితర కార్యక్రమాలు చేపట్టామని మధురిమ వివరించారు.అసెంబ్లీ ముట్టడిని అడ్డుకోవడానికి మహిళలని చూడకుండా అర్ధరాత్రి సమయంలో 3 వేల మందిని అరెస్టు చేయటమేమిటని ఆమె ప్రభుత్వ తీరును తప్పుపట్టారు.తక్కువ చదువుకున్న 14 వేల మంది వీఆర్ఎలను రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వం నూతనంగా ఉద్యోగాలు సృష్టించిందని,3800 మంది 60 సంవత్సరాలు దాటిన వీఆర్ఎలకు వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇప్పేలా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.ఆరోగ్య శాఖ గురించి అసెంబ్లీలో గొప్పగా చెప్పుకున్నా ఆర్థిక శాఖ మంత్రి హరీష్రావు గొప్ప శాఖలో పనిచేస్తున్న వారిని విస్మరించడం ఎంత వరకు సమంజసమో చెప్పాలన్నారు.సోమవారం రెండవ ఎఎన్ఎంలు అందరూ మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని ఎవరికీ వారు వ్యక్తిగతంగా ప్రజావాణిలో కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలని మధురిమ పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి రెండవ ఎఎన్ఎంలందరినీ బేషరతుగా రెగ్యులర్ చేస్తున్నట్లు ఈనెల 15 లోపు ప్రభుత్వం నిర్ణయం ప్రకటించాలని లేనిపక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి సమ్మె చేస్తామని మధురిమ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎలిజబేత్ రాణి,పద్మ,స్వరూప, జి.శైలజ,పి. శిరీష,కె.సౌజన్య,ఆర్.మధులత పాల్గొన్నారు.

## తాటిపెల్లిలో చాయ్ పే చర్చ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలు,జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి స్థానిక నాయకులతో కలిసి చాయ్పే చర్చ నిర్వహించారు.ఈ సందర్భంగా తాటిపల్లి గ్రామంలోని పలు సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రొ.జయశంకర్కు ఘనంగా నివాళులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాల యంలో నివాళు లర్పించిన డాక్టర్ చంద్రశేఖర్గౌడ్ ప్రొఫెసర్ జయ శంకర్ మన తెలం గాణ రావడానికి ఎంతో కృషి చేశారని స్టూడెంట్గా ఉన్న పుడు తెలం గాణ కోసం తపన పడ్డ వ్యక్తి.తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన విధివిధానాలు ద్వారానే తెలంగాణ సాధ్యమైందని వారు వేసిన బాటలోనే తెలంగాణ అంతా నడుస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సెక్రటరి గాంధీ ,లైబ్రరీలో చదువుతున్న స్టూడెంట్స్ అందరూ కూడా పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ సభ్యులకు డ్రైవింగ్ లైసెన్స్లు పంపిణీ

ధర్మపురి,ప్రభాతవార్త :



రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో మంజూరు చేయించిన డ్రైవింగ్ లైసెన్స్లను ధర్మపురికి చెందిన శ్రీ లక్ష్మీనర సింహస్వామి ఆటో యూనియన్ సభ్యులకు ఆదివారం డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్రెడ్డి పంపిణీ చేశారు.ఆటోయూనియన్ సభ్యులకు తమవంతు చిరుసాయం అందించాలనే ఉద్దేశ్యంతో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇట్టి డ్రైవింగ్ లైసెన్స్లను మంజూరు చేయించారని శ్రీకాంత్రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గాడిచర్ల తిరుపతి,గౌరవ అధ్యక్షులు జరిగే శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి రాజకీయ యుద్ధభేరి పోస్టర్ విడుదల

మల్యాల,ప్రభాతవార్త :



ఈనెల 13న జగిత్యాల జిల్లాలోని కోరుట్లలో నిర్వహించే పద్మశాలి యుద్ధభేరి సమావేశాన్ని విజయ వంతం చేయాలని మల్యాల మండల సర్వంఫ్ల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక ఫంక్షన్హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లాలోని పద్మశాలీలు రాజకీయాల కతీతంగా వచ్చే ఆదివారం కోరుట్లలో నిర్వహించే పద్మశాలి విజయభేరిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల సంఘ నాయకులు కస్తూరి విశ్వనాథం,పెంట సుధాకర్,కొండ బత్తిని గంగాధర్,బలవంతపూర్ గంగాధర్,తాడేపల్లి గంగాధర్,రాజేశం బాలే సంజీవ్,మహేందర్,లింగయ్యతో పాటు మండలంలోని గ్రామాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# గిదేం గొల్లెం సారు.. రుణమాఫీ సరే.. వడ్డీ సంగతేంటి.. ?

## లక్ష రూపాయలు.. రెండు లక్షలు అయె..

## అంటూ రైతుల ఆవేదన..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ )ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండోవ సారి 2018లో జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో బిఆర్ఎస్ తన మ్యానిఫెస్టోలో లక్షరూపాయల లోపు ఉన్న రైతుల పంట రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామన్న హామీతో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ రెండోవ సారి అధికారంలోకి వచ్చింది. అనడానికి ఎలాంటి సందేహం లేదు.

ప్రభుత్వం బ్యాంకులలో రైతులు తీసుకున్న పంట రుణాలను నూటికి నూరు శాతం మాఫీ చేస్తుందన్న పూర్తి భరోసాతో రైతులు బ్యాంకులలో మిత్తిగానీ, అసలు గానీ, చెల్లించడం ఆనాటి నుండే పూర్తి స్థాయిలో మానివేసారు. కొన్ని బ్యాంకులలో రైతులకు ప్రభుత్వం నుండి ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లలో ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు పథకం కింద పంట సహాయం ఎకరాన పది వేల రూపాయల సొమ్ము నుండి కొన్ని బ్యాంకుల అధికారులు వడ్డీ కట్ చేసుకున్న బ్యాంకులు లేకపోలేదు.

ప్రభుత్వం ఎన్నికల సమయంలో లక్ష రూపాయల మాఫీ ఇచ్చిన హామీ ప్రకారంగా వాటిని చెల్లించడానికి కాలయాపన జరగడం మళ్లి ఎన్నికల సమయం దగ్గరకు వచ్చిన తర్వాత లక్ష రూపాయల మాఫీ కార్యక్రమం మొదలు పెట్టడంతో బ్యాంకులో తీసుకున్న పంట రుణాలు 50వేలు తీసుకున్న రైతులకు లక్షల రూపాయలు, లక్ష రూపాయలు తీసుకున్న రైతులకు 2లక్షల రూపాయలు అసలు, వడ్డీ కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్కార్ చెల్లించేది. రైతు తీసుకున్న అసలు మాత్రమే మరి వడ్డీ సంగతేంటి అంటూ రైతులు సర్కార్ తీరును గిదేం గొల్లెం పెట్టుడం సార్.. ? రుణమాఫీ చేయడం సక్కదనం గానే ఉంది.. మరి వడ్డీ సంగతి మాటేంటి రైతులు కుడిదలో పడ్డ ఎలకలాగా గింజుకుంటున్నారు.

### బ్యాంకుల్లో.. డిఫాల్టర్‌లుగా వేలాది మంది రైతులు...

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత 2018కి ముందు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్, ఇల్లందకుంట, వీణవంక పరిధిలోని వేలాది మంది రైతులు పంట రుణాలు పొందారు. ఆ రుణాలను కొంత మంది రైతులు ప్రతియేటా రుణం చెల్లించి.. మళ్లి తిరిగి తీసుకోవడమో.. లేదా వడ్డీలు చెల్లించి రుణాన్ని తిరిగి రెన్యూవల్ చేసుకోవడమో జరుగుతూ వచ్చింది. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించడంతో సంతోషపడ్డ రైతాంగం భరోసాతో బ్యాంకుల్లో చెల్లింపులు మానుకున్నారు. ఇప్పుడు ఆ భారం తడిసి మోపడై తిరిగి రైతుల నెత్తిన బ్యాంకుల రుద్దతుండడంతో రైతన్నలు లబోదిబోమంటు న్నారు. రైతుల పిల్లల చదువుల కోసం సైతం బ్యాంకు రుణాలకు వెళ్తే సిబిల్ స్కోర్ మీకు లేదంటూ, మీరు డిఫాల్టర్ అయ్యారంటూ ఎలాంటి రుణాలు బ్యాంకులలో ఇవ్వడం లేదని రైతులు లబోదిబోమంటున్నారు.

### రైతుల ఆవేదనలు..



ఇల్లందకుంట గ్రా మా నికి చెందిన శనిగరపు స్వామి అనే రైతు ప్రభాతవార్తతో మాట్లా డుతూ సర్కార్ చేసిన లక్షరూపాయల రుణమాఫీ సక్కద నంగానే ఉం ది.. ఈ కట్టే లక్షరూపాయలు ప్రభుత్వం తిరిగి రెండోవ సారి ఏర్పడిన తర్వాత అప్పుడే చెల్లించకపోవడం వల్ల కాలయాపన జరిగి, ఇయాలా రైతులకు గుది బండగా మారిందని రైతు స్వామి ప్రభాతవార్తతో తన ఆవేదన వ్యక్తం చేసారు.



జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామానికి చెందిన రావుల సంపత్ అనే రైతు మాట్లాడుతూ సర్కార్ సన్న, చిన్నకారు బక్కపేద రైతులను ఆదుకున్నది సంతోషమే. ఈ ఐదు సంవత్సరాల కాలయాపన జరిగే బ్యాంకులలో తీసుకున్న అప్పు అసలు మిత్తి కలిపి డబుల్ అయే.. పంటల పెట్టుబడులు నాలుగింతలు పెరిగిపాయే.. అకాలం వర్షాలతో నోటికాడికి వచ్చిన పంటలు మే మాసంలో నేలపాలై.. రైతుల పరిస్థితులు అంత మంచిగ లేవు... పెద్ద మనస్సుతో కేసిఆర్ సార్.. ఎడికోడాకి బ్యాంకులతో మాట్లాడుకుని రైతులపై బారం పడకుండా వడ్డీ అసలు మాఫీ చేయాలని సంపత్ విజ్ఞప్తి చేసారు.



ఇల్లందకుంట గ్రామానికి చెందిన రైతురైతు కనుమల్ల రాజమల్లు రుణమాఫీపై మిశ్రమంగా స్పందించాడు. ఎమున్నది సారు.. సర్కార్ లచ్చుల, కోట్ల రూపాయలు ఎన్నిటికో పంచిపెడుతాళ్లు.. గీ మట్టిని పీసుకున్ని బతికే రైతులకు రుణమాఫీ కాడా.. అసలోకలు కడుతారు.. మిత్తి ఒకలు కడుతారా సారు. బువ్వ పెట్టిన తల్లి కడుపునిండా పెట్టాలే.. కేసిఆర్ సార్ మనస్సులో తలుచుకుని అసలు వడ్డీ మొత్తం మాఫీ చేయాలని వేడుకున్నాడు.

## హుజూరాబాద్ వార్త

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సిహెచ్. సతీష్, ఎఎస్ఐ సత్తయ్య, పోలీస్ సిబ్బంది సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ మరణం పట్ల మంత్రి కొప్పుల దిగ్భ్రాంతి

పెగడపల్లి - ప్రభాతవార్త :

ప్రజా గాయకుడు గద్దర్ మరణం పట్ల రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో తన గళంతో కోట్ల మంది ప్రజలను ఉత్తేజపరిచారని, తన పాటలతో ప్రజలను చైతన్య పరిచారన్నారు. ఆయన మరణం బాధకరం అన్నారు. గద్దర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రొ.జయశంకర్‌కు ఘనంగా నివాళులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కరీంనగర్ రోడ్డుయందు గల ఎస్‌కెఎన్ఆర్ డిగ్రీ కాలేజి వద్ద గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి జెడ్పిచైర్మన్,అదనపు కలెక్టర్లుతో పాటు పూల మాలవేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## బాసర సరస్వతి ఆలయంలో భక్తుల రద్దీ

ముధోల్, ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఆదివారం రోజు భక్తుల రద్దీ నెలకొంది. అధికమాసం, సెలవుదినం కావడంతో భక్తులు ఉదయం నుంచి పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. తమ చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తులకు అసౌకర్యం కలుగకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణం సరస్వతి నమోనమ: నామస్మరణతో మారుమ్రోగింది.

## తెలంగాణ సితామహుడు జయశంకర్ సార్‌కు ఘననివాళి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి అని జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవిలు అన్నారు.ఆదివారం జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని ఎలిగేడు,జూలపల్లి మండల పరిషత్ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై ప్రజలకు చైతన్యవంతం చేసిన గొప్ప పోరాడ యోధుడు అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు కలలు ఉన్న ఆయన రాష్ట్ర ఏర్పాటు కాకముందే కన్నుమూయాడు బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమేష్,సర్పంచుల పురం మండల అధ్యక్షుడు ధారబోయిన నర్సింగ్ యాదవ్,ఎంపిటిసి మల్లేశం,సర్పంచులు సంతోష్‌రావు,సొల్లు పద్మశామ్,మల్లారెడ్డి,లక్ష్మీరాజం,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 32వ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

ఎలిగేడు,ప్రభాతవార్త :



తమ సమస్యల పరిష్కారం కోంస 32 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోవడంలేదని ఆదివారం ఎలిగేడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు నోట్లో రాళ్ల వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య,మండల అధ్యక్షుడు తీట్ల శ్రీనివాస్,నాయకులు కవ్వంపల్లి దేవేందర్,ఇరుగురాళ్ల మొగిలి కొండయ్య,కవ్వంపల్లి నారాయణ,పంగ భాస్కర్,చెవుల రమేష్,సబ్బు లచ్చయ్య, దేవయ్యలు పాల్గొన్నారు.

## కడెం మండలంలో జయశంకర్ జయంతి ఉత్సవాలు

కడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం కోసం నిర్వహించిన ఉద్యమానికి ప్రతీరూపమే ప్రొఫెసర్ జయశంకర్ అని కాంగ్రెస్ పార్టీ కడెం మండల అధ్యక్షుడు మల్లేష్ అన్నారు. కడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# కన్నెపల్లిలో బంజరు దొడ్డిగా మారిన ప్రభుత్వ పాఠశాల

**-పట్టించుకోని అధికారులు**

కన్నెపల్లి, ప్రభాతవార్త

పశువులు రోడ్లపై తిరగడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. మూగ జీవాలు రోడ్లపై పడుకోవడంతో వాహనదారులు తిప్పలు పడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులకు ఈ విషయం తెలిసిన పట్టించుకోకపోవడంతో పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని గ్రామంలో తిరుగుతున్న పశువులను బంజరు దొడ్డి కబ్జాకు గురికావడంతో పశువులను స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తొలి పంచాయతీ కారోబార్‌తో జరిమానా విధిస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో కన్నెపల్లి ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బందితో పశువులను గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలోకి తీసుకువచ్చారు. రెండు రోజుల క్రితం పోలీసులు గ్రామ పంచాయతీ



అధికారులు డప్పు చాటింపు చేసిన యజమానులు ఎవరు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు గ్రామ పంచాయతీ సర్పంచ్ పట్టించుకోవడం విడ్డూరం. గతంలో ఉన్న బంజర దొడ్డి కబ్జాకు గురైన సర్పంచ్ పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై సర్పంచ్‌ని వివరణ కోరగా అసలు ఈ గ్రామంలో ప్రభుత్వ పరంగా బంజరు దొడ్డి అనేది లేదని బదిలీస్తూ నాకు దానికి ఎటువంటి సంబంధం లేదని బదులు ఇవ్వడం గమనార్హం. మూగజీవాల యజమానులకు రోడ్డుపై తిరుగకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని చెబుతూ, ఆక్రమణకు గురైన బంజర్ దొడ్డిని గ్రామ పంచాయతీకి అప్పచెప్పాలని ప్రజలు పేర్కొంటున్నారు. కన్నెపల్లి మండల ప్రతినిధి కన్నెపల్లి మండల ఎస్ఐ నరేష్‌కు చరవాణి ద్వారా వివరణ అడగగా కన్నెపల్లిలో వాహనదారులకు ఇబ్బంది కలిగేలా పశువులు రాత్రి సమయాల్లో రోడ్లపై తిరుగు న్నాయి. గ్రామస్తులకు పలు మార్లు చెప్పిన ఎవ్వరూ పట్టించుకోలేదని ఊర్లో దొడ్డి లేకపోవడంతో పాఠశాలకు తరలించాము అని పేర్కొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

**... జిల్లా జాగృతి అధ్యక్షుడు పర్శ చంద్రశేఖర్**

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

స్వరాష్ట్ర సాధనే ఊపిరిగా చివరి వరకు పోరాడిన మహానుబావుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఆయన కన్న కలల సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు పర్శ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం భారత జాగృతి 17వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పర్శ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనే ఊపిరిగా, చివరి వరకు పోరాడిన మహనుబావుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. ఆయన రగిలించిన భావజాల వ్యాప్తే నేటి తెలంగాణ సాధ్యపడిందని అన్నారు. 2006లో జయశంకర్ సార్ స్ఫూర్తితో తెలంగాణ జాగృతిని కల్వకుంట్ల కవిత స్థాపించడం జరిగిందని అన్నారు. నేటి వరకు తెలంగాన సంస్కృతి సంప్రదాయాలు కాపాడడంలో ముందు టుందని అన్నారు. తెలంగాణ యువత కూడా ఆయన కన్న కలల సాధనకై కృషి చేయాలని అన్నారు. జాగృతి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ తాలూకా



అధ్యక్షులు డోకె దామోదర్, జిల్లా మహిళా కన్వీనర్ మాచర్ల వినోద, తాలూకా మహిళా కన్వీనర్ మల్లీశ్వరి కాగజ్‌నగర్ మండల కన్వీనర్ శ్రీనివాస్, విద్యార్థి విభాగం కన్వీనర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విద్యా సంస్థల్లో పర్యావరణ కెప్టెన్ల ఎంపిక

**-విద్యా సంస్థల్లో పర్యావరణ పై ప్రత్యేక సిలబస్**

**-పాఠశాల పీఈటి సారథ్యంలో కార్యక్రమాలు**

**-ఏడాది పొడువునా పర్యావరణ చైతన్య కార్యక్రమాలు**

**-సంస్థ డైరెక్టర్(పర్సనల్, ఫైనాన్స్) ఎన్.బలరాం**

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఆరు జిల్లాలో నిర్వహిస్తున్న అన్ని కళాశాలలు, పాఠశాలల్లో పర్యావరణ అవగాహన, చైతన్యం పై ప్రత్యేక సిలబస్‌ను బోధించనున్నామని సింగరేణి సంస్థ డైరెక్టర్(పర్సనల్, ఫైనాన్స్) ఎనన.బలరాం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడాది పొడువునా అనేక పర్యావరణ హిత కార్యక్రమాలు నిర్వ హించడం కోసం ప్రతి తరగతి నుండి ఒక



చురుకైన విద్యార్థిని పర్యావరణ కెప్టెన్‌గా ఎంపిక చేస్తు న్నామని, పాఠశాల లేదా కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు కనుక చిన్నతనం నుంచే పర్యావరణం పైన అభిమానం, చైతన్యం కలిగించడం కోసం ఈ బృహత్ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలో ఇలా పర్యావరణ కెప్టెన్‌ను విద్యా సంస్థల్లో నియమించడం అత్యంత అరుదని, సింగరేణి కాలరీస్ పర్యావరణహిత చర్యల్లో భాగంగా పిల్లల్లో పర్యావరణ స్పృహను కల్పించడం త ద్వారా వారి తల్లిదండ్రుల ఆలోచన దృక్పథంలో మార్పును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సింగరేణి విద్యాసంస్థల వారు పర్యా వరణం పై స్ఫూర్తిదాయకంగా వివ రించేందుకు పర్యావరణ సంస్థలైన డబ్ల్యు డబ్ల్యూ ఎఫ్ బర్డ్ వాచర్స్, తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖల నుండి సమాచారాన్ని బోధనాంశాలు సేకరించి సిలబస్‌ను రూపొందిస్తున్నారని తెలిపారు. ప్రతి వారం ఏదో ఒక పర్యావరణహిత కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. వీటిలో క్విజ్, వ్యాసరచన కార్యక్రమాలు, విద్యా ర్థులకు పర్యావరణ పర్య టనలు, పర్యావరణ సంబంధించిన ముఖ్య దినాలను విద్యా సంస్థల్లో ఉత్సవాలు నిర్వ హించడం విద్యాసంస్థల్లో ప్లాస్టిక్ సంపూర్ణ నిషేధం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ ఇప్పటికే పర్యావరణహితంగా మైనింగ్ నిర్వహిస్తుందని, సింగరేణి వ్యాప్తంగా ఆరు కోట్లకు పైగా మొక్కలు ఆనటడంతో ఈ ప్రాంతం మొత్తం పచ్చదనంతో కళకళ లాడుతుందన్నారు

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, ప్రభాతవార్త

ఆదివారం రోజు మంచిర్యాల పట్టణంలోని సురభి కాంప్లెక్స్‌లో శ్రీహర్ష జూనియర్ కాలేజ్ 2003-2005 సిఈసి స్టూడెంట్స్ ఆధ్వర్యంలో 20 సంవత్సరాల తర్వాత ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్నేహితుల దినోత్సవం సందర్భంగా జరుపుకోవడం చాలా





సంతోషకరమని శ్రీహర్ష జూనియర్ కళాశాల అధినేత పల్లె భూమేష్ అన్నారు. అలనాటి బ్యాచ్ ఈ రోజు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. అనంతరం పల్లె భూమేష్‌ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులను సత్యం, పివి రావు, రమేష్ ఘనంగా సన్మానించడం జరిగింది. అలనాటి విద్యార్థులు ఆత్రం అరుణ్ కుమార్, సిహెచ్ మురళి, సురేష్, రఫీ, శ్రీనివాస్, కిరణ్ రావు, అవంతి, ఏ.శ్రీనివాస్ సుమారు 55 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## వరదతో కొట్టుకుపోయిన భూములకు

# నష్టపరిహారం ఇవ్వాలి

**- మాజీ ఎంపీ రాథోడ్ రమేష్**

పెంబి, ప్రభాతవార్త :



కడెం ప్రాజెక్టుపై పాలకుల నిర్లక్ష్యంతో కడెం ప్రాజెక్టుపై ఆధారపడి ఉన్న రైతులకు శాపంగా మారిందని ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పెంబి మండలంలో ఇటీవల వరదలకు కొట్టుకుపోయిన భూములను రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వ నుంచి పెంబి పరిసరాల్లోని రైతులు వారి భూముల్లో పంటలు పండిస్తున్నారని, పక్కనే కడెం వాగు ప్రవహిస్తున్న ఇంతకుముందు భూములకు నష్టం జరుగలేదన్నారు. అయితే 4 ఏళ్లుగా కడెం ప్రాజెక్టు గేట్లు రిపేర్ చేయకపోవడం, అధికారుల నిర్లక్ష్యంతో కడెం ప్రాజెక్టు పైన ఉన్న భూములు వరదలకు కొట్టుకుపోతున్నాయని అన్నారు. ఇంత జరుగుతున్నా పాలకులకు చీమకుట్టినట్లయినా లేదని వాపోయారు. నాలుగేళ్లుగా ఇలా జరుగుతున్నా నష్టపరిహారం అందించిన నాథుడే కరువయ్యారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి కడెం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేయించి ప్రాజెక్టుపై ఆధారపడి ఉన్న రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తులాల సదాశివ్, మాజీ ఎంపిపి రామేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఐదు వెంకటేష్, ఎయ్య నాగరాజు, వెంకటి, బొజ్జ గంగన్న, బొజ్జ రమేష్, కూన భీమేష్, మాజీ సర్పంచ్ షిండే సదాశివ్, మహేందర్, మాజీ ఎంపిటిసి రాంసింగ్, ప్రకాష్, సత్తెనపల్లి శక్తి కేంద్ర ఇంచార్జి రాథోడ్ శైలేందర్, కైలాష్, పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

## బాసర సరస్వతి ఆలయంలో భక్తుల రద్దీ

ముథోల్, ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఆదివారం రోజు భక్తుల రద్దీ నెలకొంది. అధికమాసం, సెలవుదినం కావడంతో భక్తులు ఉదయం నుంచి పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. తమ చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తులకు అసౌకర్యం కలుగకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణం సరస్వతి నమోనమః నామస్మరణతో మారుమ్రోగింది.

## కడెం మండలంలో జయశంకర్ జయంతి ఉత్సవాలు

కడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం కోసం నిర్వ హించిన ఉద్యమానికి ప్రతి రూపమే ప్రొఫెసర్ జయశంకర్ అని కాంగ్రెస్ పార్టీ కడెం మండల అధ్య క్షుడు మల్లేష్ అన్నారు. కడెం మం డల కేంద్రంలోని



కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు ఉద్యమ స్ఫూర్తి రగిలించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాదవ్ సునీల్, సర్పంచ్, మైనార్టీ మండల అధ్యక్షుడు బబ్లూ, మండల నాయకులు వాజిద్‌ఖాన్, భూషణం, షేక్ రఫీక్, టి.రమేష్, సోఫియాన్, చాంద్‌పాషా, రవిగౌడ్, మాజిద్‌ఖాన్, ఇతరులు పాల్గొన్నారు.

# పొడుస్తున్నపొద్దుఅస్తమించింది...గర్జించే గొంతు మూగబోయింది

### మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయిబాలకిషన్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ప్రజా గాయకులు గద్దర్ అన్న మరణం నమ్మలేకపోతున్నామని,గర్జించే గొంతు మూగబోయిందని ( పజా గాయకుడు గద్దర్ మరణవార్తతో ఆయన అభిమానులు శోక సంద్రంలో మునిగిపోయారని తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించార తన పాటలతో ఉద్యమాలకు ఊపుతెచ్చారని.కోట్లాది మందిని ఉత్తేజపరిచారని అన్నారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.గద్దర్ మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ, శేషయ్యలకు 1949లో దళిత కుటుంబంలో జన్మించాడని విద్యాబ్యాసం నిజామాబాద్ జిల్లా మహబూబ్ నగర్‌లో, ఇంజనీరింగ్ విద్యా హైదరాబాద్‌లో జరిగిందని అన్నారు. ఆనాడు 1969లో తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుకుగా పాల్గొని భావ వ్యాప్తికోసం ఆయన ఊరూర తిరిగి ప్రచారం చేశారని అన్నారు.దీనికొరకు ఆయన



బుర్రకథను ఎంచుకున్నారని అన్నారు. ఆరోజుల్లో ఆయన ప్రదర్శనను చూసిన బి.నర్సింగరావు భగత్‌సంగ్ జయంతి రోజున ఒక ప్రదర్శన ఏర్పాటు చేశారని,ఆతర్వాత ప్రతి ఆదివారం ఆయన తన ప్రదర్శనలు ఇచ్చేవారని అన్నారు. 1971లో బి.నర్సింగ రావు ప్రోత్సహంతో మొదటి పాట "ఆపర రిక్షా" రాశాడని అన్నారు.అయన మొదటి ఆల్బం పేరు గద్దర్.ఇదే ఆయన పేరుగా స్దిరపడిందని ఆయన గుర్తుకు చేసారు.

## ఎంపి ని కలిసిన తిమ్మాపూర్ బిజెపి నాయకులు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను ఆదివారం తిమ్మాపూర్ మండల బిజెపి నాయకులు కలిశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ రైల్వే స్టేషన్‌లను ఆదునీకరించే క్రమంలో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ కార్యక్రమాన్ని వర్చువల్‌గా మోడీ ప్రారంబించారు.ఈ సందర్భంగా కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు.ఈ క్రమంలో తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామస్తులు,బిజెపి కార్యకర్తలు ఎంపీని కలిసి గ్రామంలోని కాశలకుంట ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న సందర్భంగా నిధులు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,దళిత మోర్చా అద్యక్షులు ఎల్కపల్లి స్వామీ,ఓబిసీ మోర్చాజిల్లా ప్రదాన కార్యదర్శిఎర్రోళ్ల లక్ష్మణ్,గర్రెపల్లి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## వాగేశ్వరీలో హరితహారం

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండలంలోని రామకృష్ణ కాలనీలోల గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాల యన్ యస్ యస్ విభాగం,హెచ్ డీఎఫ్‌సీ బ్యాంక్ సంయుక్తంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు కళాశాల జనరల్ సెక్రటరీ డా.గంధ్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటీన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాద్యత మన అదంరిపైన ఉందన్నారు.ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటీ పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.కార్యక్రమంలో డా.గంధ్ర శ్రీనివాస్‌రెడ్డి,సంయుక్త కార్యదర్శి డా.డి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి,ప్రిన్సిపాల్,సీహెచ్ శ్రీనివాస్, అద్యాపకులు,విద్యార్దులు తదితరులు పాల్గోన్నారు.

## విశ్వబ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత, మలిదశ ఉద్య సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు మండల విశ్వబ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. విశ్వబ్రాహ్మణ కమిటీ మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజ్‌కుమార్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల్లో జయశంకర్ గారి జీవిత చరిత్రను ప్రచురించాలని, ప్రతి మండల కేంద్రంలో వారి విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. అనంతరం సుందరగిరి గ్రామంలో జయశంకర్ చిత్రపటాన్ని కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్‌కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, కమిటీ ప్రధాన కార్యదర్శి సదాచారి, కోశాధికారి వేణుమాధవ్, కమిటీ నాయకులు బాలకృష్ణచారి, బ్రహ్మాచారి, సదాచారి, వెంకటచారి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన మల్లం లక్ష్మీపతి (55)ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మానకొండూర్ ప్రభుత్వ పాఠశాలలో 1985వ సంవత్సరం 10వ తరగతి తనతో విద్యను అభ్యసించి లక్ష్మీపతి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారు. ఆదివారం మృతిచెందిన స్నేహితుడి కుటుంబాన్ని తోటి మిత్రులు పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం స్నేహితులందరు కలిసి తమ వంతు ఆర్థిక సహాయం రూ.5వేలు, 25కిలోల బియ్యాన్ని లక్ష్మీపతి కుటుంబానికి అందజేశారు. మిత్రుడి కుటుంబానికి అండగా నిలించి 1985వ పదవ తరగతి పూర్వ విద్యార్థులను పలువురు అభినందించారు.

## కొండపల్కల రజక సంఘం అధ్యక్షుడు పోచయ్య

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని కొండపల్కల గ్రామంలో రజక సంఘం శివగంగ మడేలేశ్వరస్వామి నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కొండపల్కల గ్రామ రజక సంఘం అధ్యక్షుడిగా అంతగిరి పోచయ్య, ఉపాధ్యక్షుడిగా శాతరాజు మొండయ్య, అంతగిరి సంపత్, కార్యదర్శిగా శాతరాజు శ్రీనివాస్, కుల సంఘం పెద్దమనుషులుగా లింగంపల్లి శంకరయ్య, అంతగిరి సాయిలు, శాతరాజు రాజు, శాతరాజు తిరుపతి, శాతరాజు పోచయ్య, అంతగిరి రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాతరాజు యాదగిరి, శాతరాజు శ్రీనివాస్, తిరుపతి రాజు, స్వామి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. జయంతిని పురస్కరించుకుని జయ శంకర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ తొలి దశ తెలంగాణ ఉధ్యమంలో ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపిపి వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, వైస్ ఎంపీపీ లత, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు వెంకటస్వామిగౌడ్, నాయకులు దయాకర్‌రావు,సురేందర్‌రెడ్డి, రెడ్డిమల్ల రాజనర్సులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# చొప్పదండి వార్త



## గద్దర్ మరణం బహుజనులకు తీరని లోటు

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రజా గాయకుడు యుద్ధనౌక గద్దర్ మరణం బహుజనులకు తీరని లోటు బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ అన్నారు. ఈ మేరకు ఆయన మృతి చెందడంతో ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ఆట పాటలతో రాష్ట్రంలోని ప్రజలందర్ని చైతన్య పరిచిన మహనుబావుడని అన్నారు. నిరంతరం పోరాటం చేశారని 1987 సంవత్సరంలో కారంచెడులో దళితుల హత్యలపై దళిత బహుజనులకోసం నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు గద్దర్ మరణం తీరని లోటు అని సాహితి జగత్ కూడా అందకారంలోకి వెళ్లిందని అన్నారు.

## జయశంకర్ సేవలు చరిత్రలో చిరస్మరణీయం

### - మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రోఫేసర్ జయశంకర్ సేవలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కా రెడ్డి అన్నారు. ఈ మేరకు మార్కెట్ కమిటి కార్యాల యంలో నిర్వహించిన ప్రోఫేసర్ జయశంకర్ జయంతి వేడకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి దిశ దశను చూపిన మహానుబావుడని అన్నారు. ఆయన అడుగుజాడల్లో ఎందరో నడిచారని తెలంగాణలో జరగుతున్న అన్యాయాలను వేలేత్తి చూపిన ఆయన సేవలు తెలంగాణ ప్రజలు మరువలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మార్కెట్ పాలక వర్గ సభ్యులు సిబ్బంది పాల్గోన్నారు.

## ఆర్యవైశ్య సంఘంలో ఉచిత వైద్య శిభిరం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించగా ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ శిభిరంలో వివిధ వ్యాదులకు సంబందించి 600 మంది శిభిరాన్ని వినియోగించుకొని లబ్ది పొందారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో పిల్లల వైద్య నిపుణులు డా. సముద్రాల రాజు, స్త్రీల వైద్య నిపుణురాలు డా. పల్లవి, జనరల్ ఫిజిషియన్ డా. కార్తిక్, ఎముకల వైద్య నిపుణులు డా. కృష్ణ పింకుమల్ల, ఆయుర్వేద వైద్య నిపుణులు డా. కె. అమర్‌నాత్, ఆయుర్వేద వైద్య నిపుణురాలు డా. పి. లక్ష్మి శిరిషా, జనరల్ ఫిజిషియన్ సాకారం పాల్గొని వారి సేవలను అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మామిడి లత రాజేశం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి వైద్య సేవలు అందించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిటిసిల ఫోరం మండల కన్వీనర్ సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిభిరాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందుతాయని ఉచిత మందులు ఇవ్వడం అభినందనియమని డాక్టర్ల సేవలు కొనియాడారు. ఈసందర్భంగా రాగంపేట సొసైటిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సొసైటి అధ్యక్షులు నలుమాచు మనోహర్, నలుమాచు సుదర్శన్, కార్యవర్గ సభ్యులు నలుమాచు మహేష్‌కుమార్, పాత సుధాకర్, గోలి శ్రీదర్, బొడ్ల సరోజన, పాల్గోన్నారు.

# రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి

**... పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన జడ్పీ వైస్ చైర్మన్**

**... అవయవదానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు**

బ్రేయిడ్ డెడ్ కారణంగా







*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*
కాగజ్‌నగర్ మండలంలోని విలేజ్ నెం.12కు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ సురేష్ మండల్ ఇటీవల ప్రమాదవశాత్తు పశువు ను ఢీ కొట్టడం తీవ్ర గాయాలు కాగా బ్రేయిడ్ డెడ్ అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జడ్పీ వైస్ చైర్మన్ వెంట బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

**రిటైర్డ్ ఆర్మీ జవాన్ అవయవదానికి ముందకు వచ్చిన కుటుంబ సభ్యులు**

దేశసేవ కోసం జీవితాన్ని అంకిత చేశాడు. తాను చనిపోయాక అతని అవయవాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందకు వచ్చారు. కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్ విలేజ్‌నెం. 12కు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ సురేష్ మండల్ గతనెల జూలై 31వ తేదీన ప్రమాద వశాత్తు పశువును ఢీ కొట్టిన ఘటనలో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో అతని కుటుంబ సభ్యులు అవయవదానికి ముందకు వచ్చారు. సురేష్ మండల్ నుండి సేకరించిన అవ యవాలను డాక్టర్ మరో ఎనిమిది మందికి అమర్చి ప్రాణాలు కాపాడారు. తమ కుమారుడు చని పోయి కూడా అవయవదాయాలతో ఎనిమిది మందిని కాపాడడం తమకు ఆనందాన్ని కల్గిస్తుందని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భాగ్య తపాసి మండల్, కుమార్తె అనుష్క ఉన్నారు. ఆదివారం నిర్వహించిన సురేష్ మండల్ అంత్యక్రియల్లో ఎక్స్‌సర్వీస్‌మెన్ వెల్ఫేర్ సొసైటి అసోసియేషన్ శివకుమార్, జనరల్ సెక్రటరి సునిల్ మండల్ వైస్ ప్రెసిడెంట్ పి. మండల్, స్టేట్ కోఆర్డినేటర్ అబ్దుల్ నయీమ్, గ్రామస్థులు,యువకులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

**..జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి**



*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త*
పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వడేపల్లి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పద్మశాలీ సంఘం జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కొండ లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఇరుకుల అంజనేయులు, కడదాసు మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మారని వెంకటేశ్వర్లు, కోశాధికారి వనమాల మురళీ కృష్ణ, గౌరవాధ్యక్షులు సామల రాజయ్య,లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యవర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని అందుకు తన ప్రోత్సాహం ఎళ్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఆసిఫాబాద్‌లో నిర్మిస్తున్న పద్మశాలీ సంఘం భవనానికి రూ. 50 లక్షల రూపాయలతో పాటు స్థలం కోసం స్వయంగా 5 లక్షల రూపాయలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో మహనీయుడైన కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముందుగా మార్కొండేయ ఆలయం నుండి పట్టణంలోని పొట్టి శ్రీరాములు, గాంధీ చౌక్, వివేకానంద చౌక్, కుమ్రం భీం చౌక్ మీదుగా సభ వరకు పద్మశాలీలు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా టీజీవో సంఘం అధ్యక్షుడు శ్యామ్ నాయక్, ఎంపిపీ మల్లికార్జున్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్ మార్కెట్ కమిటి ఐర్మన్ గాదేవని మల్లేష్, మాజీ చైర్మన్ చిలువేరు వెంకటేశ్వర్ల, బీసి సంఘం జిల్లా అధ్యక్షుడు రూపున రమేష్, బీజేపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, పద్మ శాలీ సంఘం రాష్ట్ర నాయకులు నల్ల కనకయ్య , గుండా శంకర్, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, పద్మశాలీలు హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గద్దర్‌కు ఘన నివాళి



*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*
ప్రజాగాయకుడు గద్దర్ మృతిపట్ల వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి వద్ద గల అమరవీరుల స్థూపం దగ్గర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గద్దర్ మరణించడం ప్రజానీకానికి తీరని లోటు అన్నారు. వామపక్షాల భావంతో ప్రజలను చైతన్యపరచడంలో ముందుండేవారని, తన పాటతో, ఆటతో తన గానంతో లక్షలాది ప్రజలను మైమరిపించి ప్రభుత్వాల పనితీరును ఎండబెట్టడంలో ముందుండే వారన్నారు. బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని తపన పడేవారిలో ముందుండేవారని పేర్కొన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే తన పాట రూపంలో తన గళాన్ని వినిపించే నాయకుడు మన నుండి విడిపోవడం చాలా బాధకరమని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కనికరపు రాకేష్, నాయకులు నాగుల విష్ణు, సాబీర్, నాగుల మహేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ వార్త

# స్నేహితుల దినోత్సవ వేడుకల్లో ఏనుగు మనోహర్‌రెడ్డి

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో అభిమానులు, యువకులతో కలిసి కేక్ కట్ చేశారు. యువతకు ఫ్రెండ్‌షిప్‌డే శుభాకాంక్షలు తెలిపారు.

# కళా తపస్వి జన్మదిన వేడుకలు

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



వేములవాడ పట్టణంలోని కళాసంస్థల ప్రధాన కార్యాలయంలో జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు యెల్లా పోచెట్టి 58వ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి మామిండ్ల దశరథం పోచెట్టికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల తిరుమల్‌గౌడ్, నాగ రమేశ్, బొడ్డు రాములు, సావనపెల్లి శ్రీనివాస్, వారాల దేవయ్య, మానువాడ లక్ష్మీనారాయణ, మారం ప్రవీణ్, బుర్ర శంకరయ్య, పిన్నింటి హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ మరణం తీరని లోటు

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



ప్రజాగాయకుడు గద్దర్ మరణించడం ప్రజానీకానికి తీరని లోటని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్షాల భావంతో ప్రజలను చైతన్యపరచడంలో ముందుండేవారని వారన్నారు. తన పాటతో, తన ఆటతో తన గానంతో లక్షల మంది ప్రజలను మైమరిపించి ప్రభుత్వాల పనితీరును ఎండబెట్టడంలో ముందుండేవారని వారన్నారు. గద్దర్ మరణించడం చాలా బాధాకరమన్నారు.

# పోలీసు కానిస్టేబుళ్ల భర్తీలో జివో 46ను మిహాయించాలి

### ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమిస్తున్న పోలీసు కానిస్టేబుళ్ల ఉద్యోగాల భర్తీలో మెరిట్ ప్రాధాన్యతగా భర్తీ చేయాలని ఎంపిక ప్రక్రియలో ప్రభుత్వం జివో ఎంఎస్ 46ను మినహాయించాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆదివారం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాటా్లడారు. టిఎస్‌పిఎస్‌సి సంబంధించి అభ్యర్థులను మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలన్నారు. జివో ఎంఎస్ 46 ప్రకారం భర్తీ చేస్తే చాలామంది గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే వారికి అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం దీనిపైన దృష్టిసారించి జివో ఎంఎస్ 46ను పోలీసు కానిస్టేబుళ్ల నియామానికి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా పంచాయితీ రాజ్ శాఖ సంబంధించిన మండల, జిల్లా మహిళా సమైఖ్యకు ఉద్యోగులకు, అపరేటర్లకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని దాదాపు 1,542మంది ఉద్యోగులు మహిళా సంక్షేమ పథకాలు అందేలా ప్రతి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటారని ప్రభుత్వం వారి సంక్షేమ గురించి ఆలోచించాలని ఆయన కోరారు. అదేవిధంగా వారి కుటుంబాల్లో 178 మంది కారుణ్య నియామాకాలకు సంబంధించి ఉన్నారని ప్రభుత్వం వారి గురించి ఆలోచించి సానుకూలంగా స ్పందించాలన్నారు. రాష్ట్రంలో దళితులకు ఉపాధికింద 2011 నుండి 2013 వరకు వారికి రూ.2లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇచ్చారని కొన్ని ఆర్థిక పరిస్థితుల్లో వారు తిరిగి కట్టలేకపోయారని నిత్యవసర ధరలు పెరటంతో వారు ఆర్థిక ఇబ్బందుల్లో కట్టలేకపోయారని అలాంటి వారికి ప్రభుత్వం రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# జయశంకర్ సార్ సేవలు మరువలేనివి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్‌సార్ సేవలు మరువలేనివని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం జయశంకర్ జయంతిని పురస్కరించుకుని జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించిన ప్రొఫెసర్ జయశంకర్ కెసిఆర్ వెన్నంటిఉండి ముందుకు నడిపించాడన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తరుణంలో మన మధ్య జయశంకర్‌సార్ లేకపోవటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, యూత్ అధ్యక్షుడు కొట్టే రమేష్, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణతో పాటు బిఆర్‌ఎస్ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రజాయుద్ద నౌక గద్దర్ మృతిపట్ల ఉల్కిపడ్డ మంథని

### విప్లవాల పురిటిగడ్డ మంథనితో గద్దర్‌కు ప్రత్యేక అనుబంధం

మంథని - ప్రభాతవార్త

ప్రజాయుద్దనౌక విప్లవ కారులకు ఉద్యమ స్ఫూర్తిని తన పాటలద్వార నింపిన ప్రజాగాయకుడు గద్దర్ అకాల మరణం పట్ల విప్లవాలకు పురిటిగడ్డ అయిన మంథని ప్రాంతం ఒక్కసారిగా ఉల్కిపడింది. పీపుల్స్ వార్ ఉద్యమం సమయంలో మంథని ప్రాంతంలో పీపుల్స్‌వార్ నక్సల్స్ అడ్డాగా ఉండటంతో అండర్ గ్రౌండ్‌లో ఉన్న సమయంలో గద్దర్ మంథని ప్రాంతంలో అనేక సార్లు పర్యటించి ఈ ప్రాంత విప ్లవకారులకు స్ఫూర్తిని నింపారు. పీపుల్స్‌వార్‌పైన 1989లో అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి నిషేదం ఎత్తివేశారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రిగా వచ్చిన నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి ప్రభుత్వం అనుమతితో పుల్ ్ వార్ నక్సలైట్ల ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలిసారిగా 1990 ఏప్రిల్, 2న మంథనిలో బహిరంగ సభను నిర్వహించారు. మంథని పట్టణ శివారులోని సూరయ్యపల్లి గ్రామంలో నిర్వహించిన పీపుల్స్‌వార్ బహిరంగ సభకు ప్రజాయుద్దనౌక గద్దర్ పాల్గొని తన ఆట పాటలతో విప్లవకారులకు మరింత స్ఫూర్తిని నింపారు. ఈ సభకు విప్లవ కారులు, సానుభూతి పరులు, అభిమానులు వేలసంఖ్యలో పాల్గొన్నారు. ఆ సందర్భ ంలోనే గద్దర్ మాట్లాడుతూ మంథని ప్రాంతం ఇక్కడి అటవీ ప్రాంతం ఉద్యమాలకు నిలయంగా ఉందని ఇక్కడి నుండి అనేక మంది ఉద్యమ కారులు కేంద్ర కమిటీలో ఉన్నారని మంథని ప్రాంతంపైన తనకు ప్రత్యేక అనుబంధం ఉందని అండర్‌గ్రౌండ్‌లో ఉన్న సమయంలో మంథని అడవుల్లో తిరిగానని గద్దర్ తెలుపటం విశేషం. అనంతరం మంథని ప్రాంతానికి మరో కార్యక్రమంలో పాల్గొనటానికి గద్దర్ వచ్చి మంథనితో అనుభంధాన్ని చాటుకున్నారు. గద్దర్ మరణ వార్త విన్న వెంటనే మంథని ప్రాంతానికి చెందిన విప్లవాభిమానులు, గద్దర్ అభిమానులు ఉల్కిపడ్డారు.

# ఘనంగా సుష్మా స్వరాజ్ వర్ధంతి, జయశంకర్ జయంతి వేడుకలు

కరీంనగర్ టౌన్ (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై జాతీయ స్థాయిలో పార్లమెంట్‌లో ఎలుగెత్తిన కేంద్ర మంత్రి, మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత సుష్మా స్వరాజ్, ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం, ఉద్యమ స్ఫూర్తిదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌లని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీల క భూమిక పోషించిన గొప్ప మహనీయులు సుష్మా స్వరాజ్, ప్రొఫెసర్ జయశంకర్‌లని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. సుష్మా స్వరాజ్ వర్ధంతి, జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులు సుష్మా స్వరాజ్, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవరెడ్డి, నాయకులు బండ రమణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, నరెడ్ల ప్రవీణ్‌రెడ్డి, రమేష్, రాచర్ల శ్రీనివాస్, కొండల్ రెడ్డి, గుర్రం సంతోష్, ముప్పు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## జిల్లా అధికార ప్రతినిధిగా క్రాంతికుమార్

మంథని - ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా మంథని పట్టణానికి చెందిన బిజెపి నాయకుడు పోతరవేణి క్రాంతికుమార్‌ను నియమించారు. ఈమేరకు ఆదివారం జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ నియామాక పత్రాన్ని అందించారు. తనపైన నమ్మకంతో బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించిన జిల్లా అధ్యక్షునికి అదేవిధంగా సహకరించిన రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి, రాష్ట్రప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్, జిల్లా ఇంఛార్జీ రావుల రామ్‌నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునిల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ది కోసం మంథనిలో బిజెపి జెండా ఎగురవేయటానికి నిరంతరం కృషిచేస్తానని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదలో ఎక్లాస్‌పూర్ వాసి మృతి

మంథని - ప్రభాతవార్త



ఆదివారం తెల్లవారు జామున జరిగిన రోడు ప్రమాదంలో మండంలోని ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన మల్ల సంపత్‌రెడ్డి (40) మృతిచెందాడు. ఎక్లాస్‌పూర్ గ్రామం నుండి తెల్లవారు జామున వాకింగ్ కోసం గాడుదల గండి గుట్ట వైపు వెలుతున్న సంపత్‌రెడ్డిని వెనుకవైపు నుండి గుర్తుతెలియని వాహనం ఢీకొనగా అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

## కరీంనగర్‌లో ఘనంగా సర్దార్ రవీందర్ సింగ్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్ (ప్రభాతవార్త):



రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ జన్మదిన సందర్భంగా కరీంనగర్ నగరంలో స్థానిక తెలంగాణ చౌక్‌లో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో వంద మంది టిప్పర్ డ్రైవర్లకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, ఆయన మాట్లాడుతూ.. బిఆర్‌ఎస్ జాతీయ నాయకుడు సర్దార్ రవీందర్ సింగ్ అని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, వారికి భగవంతుడు అన్ని వేలలా ఆయురారోగ్యలను, అష్ట ఐశ్వర్యాలను, సుఖ సంతోషాలను, అలాగే రాజకీయంగా ఎన్నో ఉన్నతమైన పదవులు రావాలని ఆకాంక్షించారు. ఈ కరీంనగర్ నగరానికి ఎంతో సేవ చేశారని, స్మార్ట్ సిటీలో కరీంనగర్ పేరు రావడం కోసం నిరంతరం కృషి చేశారని, అదేవిధంగా రూ.1 అనేక సంక్షేమ పథకాలు కరీంనగర్ నుండే మొదలుపెట్టి, ఈ నగరానికి దేశ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని హరిప్రసాద్ అన్నారు. అదేవిధంగా నగరంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకుడు పెండ్యాల మహేష్ ఆధ్వర్యంలో కిషన్ నగర్‌లో రెండు క్వింటాల్ల టమోటా పంపిణీ చేయడం జరిగింది. బిఆర్‌ఎస్ పార్టీ నాయకుడు కెమసారం తిరుపతి ఆధ్వర్యంలో ఏకలవ్య నగర్ కోతిరాంపూర్‌లో క్వింటాలు వంది కురను పంపిణీ చేయడం జరిగింది. తదితర నాయకులు పలుచోట్ల కేక్ కటింగ్‌లు చేసి, పలువురికి సాయం అందజేయం జరిగింది.

# గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త

కార్మిక చట్టాల సంస్కరణపై మరో ఉద్యమం చేపట్టతామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి గ్రామపంచాయతీ సిబ్బంది ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక మిర్యాలగూడ మండల పరిషత్ సమావేశమందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు సంస్కరణ పేరిట కొత్త చట్టాలు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొత్త చట్టాలు కార్మికులకు ఉరితాలుగా మారుతున్నాయని, కార్మికుల సంక్షేమాన్ని పూర్తి విస్మరించేందుకు పాలకులు కుట్రలు చేస్తున్నారన్నారు. 32 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కార్మికుల స్థానంలో ప్రైవేట్ వ్యక్తులను నియమించి పనులు చేయించుకోవడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సహాయకార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, సిఐటియు నాయకులు దయానంద్, శ్రీనివాస్‌తో పాటు జిపి సిబ్బంది మంద అనూక్, శివ, బుచ్చయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నర్సయ్య, నాగరాజు, రవి, వెంకటేశ్వర్లు, సైదులు, జహీర్, ప్రసాద్, సుశీల, సైదమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.




# జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తి..మనందరికి ఆదర్శం

మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 6 ప్రభాతవార్త

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ నినాదం ఇంటింటికి చేరడంతోనే తెలంగాణ ఉద్యమానికి ఊపిరిచ్చిందని, ఆతని నినాదంతోనే ఢిల్లీ దిగివచ్చి కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ తెలంగాణ ప్రకటన చేశారని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని హనుమాన్‌పేట వద్ద గల ఫ్లైఓవర్‌బ్రిడ్జి కింద ప్రొఫెసర్ జయశంకర్‌సార్ విగ్రహంతో పాటు మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్, అబ్దుల్‌కలాం, సావిత్రిబాయిపులే, అమరవీరుడు శ్రీకాంత్‌చారి విగ్రహాల స్థాపనకు మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్, సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్‌సార్ తెలంగాణ ఉద్యమానికి ముందుండి నడిపించిన గొప్ప నాయకుడుగా అభివర్ణించారు. ఆయన ఉద్యమ స్ఫూర్తి నిరాడంబర జీవితమే మనందరికి ఆదర్శప్రాయమన్నారు. పట్టణ నడిబొడ్డులో మహనీయుల విగ్రహాలను బిఎల్ఆర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం బిఎల్ఆర్ లాంటి సామాజిక సేవకుడు ఎంతో అవసరమని, అతనితోనే మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుందన్నారు. పైసలు అందరికి ఉంటాయి..కానీ ఖర్చు పెట్టే నైజమున్న నాయకుడే ప్రజలకు మేలు చేయగలరని తెలిపారు మా సంపూర్ణ మద్దతు బిఎల్ఆర్‌కు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణు గోపాల్‌రెడ్డి, జిల్లా ఎంపిటిసిలఫోరం కార్యదర్శి బెజ్జం సాయి, చిలుకూరు బాలు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, క్రికెటర్ జాని, బండి యాదగిరిరెడ్డి, రుణాల్‌రెడ్డి, రవినాయక్, నాగలక్ష్మితో పాటు సిద్దూనాయక్, అజారుద్దీన్, సర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్, రాజబోయిన నాగరాజు, పాతకోటి సుధాకర్, బిసి సంఘం రాష్ట్ర నాయకులు పగిడి జీడయ్యయాదవ్, తిరుమలగిరి అశోక్, సర్నాల వెన్న, గుడిపాటి కోటయ్యయాదవ్, దశరథనాయక్, వెంకటేష్‌గౌడ్, దారం మల్లేష్‌యాదవ్, బిసి యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు చిలకల మురళీయాదవ్, జెఏసి రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్‌తో పాటు కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఎస్‌సి,ఎస్‌టి , బిసి యువజన నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# ఘనంగా జయశంకర్‌సార్ జయంతి వేడుకలు

మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 6 ప్రభాతవార్త



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావులు మాట్లాడుతూ జయశంకర్‌సార్ సమాజ స్థితిగతుల పట్ల అవగాహన పొంది ప్రతి ఒక్క వ్యక్తి చదువుకుంటేనే భాగపడుతారని, విద్య లేనిదే ఏ వ్యక్తి అయినా ముందుకు సాగలేడన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శేషన్న, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ పోషయ్య, టెక్నికల్ టిఎ పురుషోత్తం, కార్యాలయ సిబ్బంది చంద్రకళ, సోమమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్, జిపి సిబ్బంది మంద అనూక్, శివ, సైదులు తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుసమితి మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండల్, ఎఎంసి డైరెక్టర్ చిలుక విద్యాసాగర్, బిఆర్ఎస్ నాయకులు కొత్త వెంకటేష్, ఎండి షోయబ్, దినేష్, హరి, బిసి సంఘం నాయకులు మారం శ్రీనివాస్, నాగభూషణం, శ్రీనాథ్, మురళీయాదవ్, ఫయాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1986–88 సిఈసి గ్రూప్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సమ్మేళన కార్యక్రమాన్ని కళాశాలలోని కాన్ఫరెన్స్‌లో నిర్వహించారు. 36 ఏళ్ల అనంతరం కామర్స్ బోధించిన లెక్చరర్ కె.నర్సింహులును కళాశాలలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ మంచి పౌరులుగా, ఉద్యోగస్తులుగా వివిధ రంగాల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు. మానవ విలువలను పెంపొందించాలని కోరారు. సుమారు 45మంది పూర్వ విద్యార్థులు హాజరై తమ గత మధుర స్మృతులను గుర్తు చేసుకొని భవిష్యత్‌లో కూడా తమ అనుబంధాలను కొనసాగించాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బిక్కి నరేందర్‌బాబు, పి.చందు, నర్సోజి, రేపాల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, పాపయ్య, రేణుక, ఉషారాణి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు ఎల్లప్పుడూ అండగాఉంటాం

త్రిపురారం,6ఆగస్టు,ప్రభాతవార్త:



ఆపదలో ఉన్న అభాగ్యులు, ఆపన్నులకు ఎల్లప్పుడూ అన్నివిధాలుగా అండగా ఉంటానని బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని బెజ్జికల్ ,చెన్నాయిపాలెం,బొర్రాయి పాలెం,రాజేంద్రనగర్, లోక్యతండా,అంజన పల్లి తదితర గ్రామాలోని సుమారు 62మంది 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని స్వయంగా వారింటికే వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ లక్ష్యంగా భావించిన తాను ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ,గిరిజనులకు ,వికలాంగులకు,అనాథలు,వృద్ధులకు ఆసరాగా ఉండేందుకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా మున్ముందు సంస్థయొక్క కార్యక్రమాలను విస్తృత పరుస్తామన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా సహాయం పొందవచ్చన్నారు. అనంతరం వంద్ల చెట్లను ,జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) వైస్ ఎంపిపి దిలీప్‌రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షులు అనంతరెడ్డి, వెంకటరమణ, సర్పంచులు గజ్జెల కోటిరెడ్డి, హనుంత్‌నాయక్,చెవుల రామయ్య,గుండ్లపల్లి సునీత వెంకట్‌రెడ్డి,వీరయ్య, నగార గౌతమి,మాజీ సర్పంచులు ఇంద్ల జానకి రాములు,ప్రసాద్, కోటి ,కరీం,కాంతారావు, మోహిన్ బాషా, ఫౌండేషన్ సభ్యులు చిరంజీవి,అశోక్,అజయ్,రవి,జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు

త్రిపురారం,6ఆగస్టు,ప్రభాతవార్త:



తెలంగాణ సిద్ధాంతకర్త,ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 89వ జయంతివేడుకలను ఆదివారం మండలంలోని పలు ప్రభుత్వ ,గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు కార్యాలయంలో, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.హుస్సేన్ ,ఎంపీవో ధూపాటి భిక్షంరాజు, సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్,మాధవిలత ,కలకొండ శివ,మంజుల కూతాటి చంద్రశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన కాంగ్రెస్ నాయకులు

త్రిపురారం,6ఆగస్టు,ప్రభాతవార్త:



రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే దళితుల ఆత్మగౌరవ సభకు మండల కేంద్రంలో వివిధ గ్రామాలనుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య,జిల్లా పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కూరపాటి సైదులు,మండల అధ్యక్షులు అవిరెండ్ల వీరయ్య ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ జెండాలు చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు.వారు మాట్లాడుతూ పార్టీకి ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతుందని ,పార్టీ శ్రేణులంతా సంఘటితంగా పనిచేస్తే అధికారం తమదే అన్నారు.మోటార్ సైకిల్ ర్యాలీతో నల్లగొండకు బయలుదేరారు. వెంకట్‌రెడ్డి నరేష్, కోటేష్, నాగరాజు,సైదులు,వెంకటేశ్వర్లు, కార్తీక్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తడకమళ్ల(మిర్యాలగూడరూరల్), ఆగస్టు 6 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం తడకమళ్లలో 1995–1996 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అనాడు పదవ తరగతి విద్యనభ్యసించిన 40మంది విద్యార్థులు పాల్గొని అనాటి బాల్యస్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గులాం రసూల్, అచ్చిరెడ్డి, కొత్తపల్లి జోసఫ్, విద్యార్థులు రాచకొండ రవీందర్, ఓంకార్, నాగబాబు, సైదులు, సింగు సైదులు, రమేష్, గీత, చంద్రకళ, ఖలేదా తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి


## అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల అభ్యునతికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య అన్నారు. ఆదివారం రజక సంఘం ప్రమాణ స్వీకర మహోత్సవం కార్యక్రమం ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రజక సంఘంకు మార్డన్ దోబి ఘట్ నిర్మాణం సబ్సిడిపై విద్యుత్ అందజేయడం జరుగుతుందని అన్నారు. రజక సంఘం సిరిసిల్ల అధ్యక్షుడిగా దండు శ్రీనివాస్, ప్రధాన కార్యాదర్శి కాసర్ల మహేందర్, కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకరం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జడ్పి చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, బిఆర్ఎస్ నాయకులు జిందం చక్రపాణి, సిని నటుడు సదానందం, తెలంగాణ రజక సంఘం అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, వివిధ మండలాల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.





## టిటిడి చైర్మన్‌ను కలిసిన నాస్కాబ్ చైర్మన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవాస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని ఆదివారం నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ మర్యద పూర్వకంగా కలిశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో టిటిడి అధ్వర్యంలో పునఃనిర్మాణం చేస్తున్న వేంకటేశ్వర ఆలయంకు అదనపు నిధులు మంజురుపై చర్చించారు. టిటిడి చైర్మన్ సానుకులంగా స్పందినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వీరితో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకు చీటి నర్సింగ రావు, జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెగడపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెగడపల్లి, ప్రభాతవార్త :

పెగడపల్లి మండల కేంద్రంలో రామక్రిష్ణ విద్యాలయంలో పదవ తరగతి చదివిన 2004-05 సంవత్సరంకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి దీవెనలు పొందారు. బాల్యంతో తమ తమ అభిప్రాయాలను మిత్రులతో కలిసి పంచుకున్నారు. చిన్న నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గురువులు జూపల్లి తిరుపతి రావు, వేణుగోపాల్ రావు, మాదారపు ప్రశాంత్ రావు, నేదని రాములు, బైర శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు సుమతి, ప్రవల్య, ప్రణీత, సరిత, మౌనిక, అరుణ్‌కుమార్, విష్ణు, శ్రీనివాస్, రమేష్, సత్యనారయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఒకరోజు ఇంగ్లీష్ శిక్షణ



కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:

ఎస్సీ ఈఆర్టీ, విల్ టూ కెన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 40 రోజుల, ఉచిత ఆన్లైన్ శిక్షణా తరగతులు కరీంనగర్ జిల్లా టీచర్స్ అందరికీ రోజు గంట సేపు నలభై రోజులు జరుగుతున్నాయి. ఆదివారం కార్యక్రమంలో భాగంగా ఒకరోజు ఫిజికల్ క్లాస్ అనేది కరీంనగర్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో కలెక్టర్ ఆడిటోరియంలో తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రావు హాజరైయ్యారై మాట్లాడుతూ.. టీచర్లు ఇంగ్లీష్ బాగా నేర్చుకొని ఫీలింగ్స్ ద్వారా బాషను నేర్పించినట్లయితే పిల్లలు బాగా నేర్చుకోగలుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విల్ టు కెన్ సంస్థ అధినేత రామేశ్వర్ గౌడ్ 500 మంది ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. టీచర్లు గత 19 రోజుల నుండి ఆన్లైన్‌లో నేర్చుకుంటున్న అంశాలపై తర్ఫీదు ఇచ్చారు. ఇంగ్లీష్ ఎలా సులభంగా మాట్లాడవచ్చు మెలకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కె. అశోక్‌రెడ్డి, మండల విద్యాధికారి మధుసూదన చారి, డిస్ట్రిక్ సైన్స్ ఆఫీసర్ చాడ జయపాల్‌రెడ్డి, తెలంగాణ మాథ్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు జంగ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ఉపాధ్యాయులందరూ రామేశ్వర్ గౌడ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా గ్రంధాలయంలో ఘనంగా ఫ్రెండ్షిప్ డే సెలబ్రేషన్స్



కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ఫ్రెండ్షిప్ డేను పురస్కరించుకుని విద్యార్థులతో సందడి సందడిగా స్నేహితుల దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకరికి ఒకరు ఫ్రెండ్ షిప్ బాండ్‌లను కట్టుకుంటూ స్వీట్‌లను తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యూత్ నాయకులు దూలం సంపత్ గౌడ్, పటేల్, శ్రావణ్ రెడ్డి, నరేష్ రెడ్డి, రవి గౌడ్, చుక్క శ్రీనివాస్, సతీష్, గ్రంధాలయ సిబ్బంది గౌతమి, లక్ష్మి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్ మృతి తీరని లోటు: మాల మహానాడు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమానికి తన పాటలతో ఊపు తెచ్చిన గద్దర్ మృతి తీరని లోటని మాల మహానాడు నేతలు అన్నారు. గద్దర్ అకాల మరణం చెందడం పట్ల మాల మహానాడు నేతలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నేతలు మాట్లాడుతూ.. దళిత కుటుంబంలో జన్మించిన గద్దర్ తన పాటలతో ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధ నౌకగా పేరు తెచ్చుకున్నారన్నారు. 1969 నుండి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో తన పాటలతో ప్రజలను చైతన్యవంతులను చేశారన్నారు. గద్దర్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని వేడుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాళ్ల వెంకటేష్, ఇరుకుల యాదగిరి, కాడె శంకర్, కర్నే పవన్‌కుమార్, దామెర సత్యం, కటకం లోకేష్, ఎన్ని రాజ మల్లయ్య, గోడ కనకయ్య, గంటల రేణుక, శకుంతల, మాధవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్ఫోర్స్ జీగేల్-2023



కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:

ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాలపై చాలా అవగాహన కల్పించాలని, వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని, తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు కె. అనిత్‌తో కలిసి స్థానిక రేకుర్తిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల వారి ఆధ్వర్యంలో అల్ఫోర్స్ జీగేల్-2023 పేరుతో నిర్వహించినటువంటి సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై, సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి, చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల కేరింతల మధ్య



ఘనంగా ప్రారంభించారు. వేడుకలను పురస్కరించుకొని భారతదేశంలో ఐఐటీల్లో, ఎన్ఐటీల్లో, మెడికల్ కళాశాలల్లో సీట్లను సాధించిన విద్యార్థులను చాలా ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరా జాన్సన్ పాఠశాలల్లో స్నేహితుల దినోత్సవ సంబరాలు

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:



నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో విద్యార్థులు ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలు సంబరంగా జరుపుకున్నారు. చిన్నారులు ఆట, పాటలతో పాఠశాల ప్రాంగణాన్ని కోలాహలంతో నింపివేశారు. ఇందులో భాగంగా పాఠశాల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో స్నేహభావం పెంపొందించాలని, సృష్టిలో ఎలాంటి అమరికలు లేని బంధం ఒక స్నేహానికే ఉందని, ఎటువంటి బేధాభావాలు లేని బంధం స్నేహబంధం అని, ప్రతి ఒక్కరికి స్నేహం అనేది జీవితంలో ఒక అద్భుత అవకాశం అని, స్నేహానికి వయస్సు తారతమ్యాలు ఉండవని, విద్యార్థులు పాఠశాల విద్యాభ్యాసం దశ నుండే స్నేహపూరిత వాతావరణాన్ని అలవరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలియజేసుకొని ఫ్రెండ్షిప్ బ్యాండ్‌లు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్ వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డిలు పాల్గొని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.